The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspa[per] for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును


సం॥ చందా రూ ౬-౦-౦
అర్ధ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. THURSDAY 28-6-1934

ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామ సం॥ జ్యేష్ఠ బ॥ ౧ గురువారము ౨౩-౯-౧౩౪౩ ఫ. { సంచిక ౧౫



ఆంధ్ర పరిశోధక మహామండలి

ఇంతవరకును జరిగిన కార్యము

ఈమండలి పక్షమున పరిశోధనము జరుగుచున్నది మాటుపల్లియున్న శాసనము కనిపెట్టబడి ప్రకటించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి మాదిరెడ్డికుంట కాలేసముద్రము అంగడిబిక్షిలోనను తాత్రుత దొరికిన శిలాశాసనములు పొరతనమువారి రాజ్యపొష్పన హనుమకొండ గ్రంథాలయాధికారమునకు చేర్పబడినవి మరికొన్ని శాసనములు గుర్తింపబడినవి ఇవియన్నియు గ్రంథాలయ భవనము చెంత దిబ్బలుగా ఉంచి అనుసరించి సురక్షితముగా నుంచుటకును, శాసనలిపి నభ్యసించుటకును గల ప్రయత్నములు జరుగుచున్నవి అందికాలమున హైదు కోలులలో నున్నదియు భాషేపేట నాకాయుక్త తోలుగ నుపయోగించునదియునగు శాసనములంటయు గ్రంథాలయభవన మలంకరింపగలవు ఈమండలి పక్షమున తిరునాలలో సభ్యుడగు కొండెపాక కనకయ్యగారిచే గనిపెట్టబడిన రెండవ ప్రతాపరుద్రుని తెలుగు భాషలో నున్న ఎన్నిది శాసనశిలలు రెండు సంఘసభ్యులగు శ్రీమాను వరదరాజులు దవంచ వెంకటరావు మా వెంకట రమణాచార్యులుగారలు అత్యంతశ్రమతో హైదరాబాదు తెచ్చి యుంచిరి అందొకటెత్తు ప్రతులుగూడ దీయబడెను తరువాత కొన్నిదినములకు శాసన శిలాఖండములు రెండును ఎవరో గొంపోయిరి అంధ్రవాఙ్మయమున కమూల్య సహాయకంములగు ఇట్టిశాసనరత్నములు ఎంతో శ్రమపడి కనిపెట్టి యుద్ధరింపదీక్షవహియుండుట జరుగుచుండె ఇంకొకవైపు మన్ననిరూపగములుగా స్వార్థపరులు గొంపోవుట చాల పరితాపకరము వాని తెలిసినవారు శాసనములయొక్క సంఘమునకు దెలిపినచో కృతజ్ఞతాభిజ్ఞులు. తెలిపి శాసనముల సురక్షితము గావింపగలవారు స్థాపకుల శ్రద్ధతో దోడ్పడ ప్రార్థితులు

తిరునాల సెలవులలో మా ఆంధ్రపరిశోధక మహామండలిభవనమున చోరుడు ప్రవేశించి కొన్ని విలువగల వస్తువులు దొంగిలించెను దొంగిలింపబడినవానిలో సంఘమునకు సంబంధించిన చరిత్ర దృష్టితో మిగులవిలువగల వెండినాణెములు నాణెముల పంచ్రెండుగలవు లోహముపయిగల యాదలో నదిదొంగిలింపబడెను అమూల్యములగు నాణెముల గోల్పోవుటచే మా సంఘమునకు గల్గిన కొరత చాలగొప్పది ఇందులకు సంఘమువారు మిగుల వగచుచున్నారు

వరంగల్లు చెంత వరసమ్మపేటకొత్తు ప్రక్కగా క్రొత్తగా కట్టబడుచున్న ఒకగృహపు పునాదిలో మూడు శాసనఖండములు లభించినవి అందు రెండుఖండములు జైనులు సాధించిన కన్నడశాసనము ఇది సమగ్రముగనుండుట దాని విశేషము రెండవది గణపతిదేవుని శాసనమునకు భాగము గు శిలాఖండము ఈరెండు శాసనములు మాసంఘమువారి ప్రార్థనచే గృహయజమాని గద్దెకట్టి పంపినిలుపింపగా కొనిపించినారు పరిశోధకుల కందుబాటులో నుంచుటకు మా ప్రార్థన మంగీకరించిన గృహయజమానికి కృతజ్ఞులము ఆచిరకాలములో మహామండలి సమావేశము జరుగనున్నది. అందుమండలి మునుపుసంవత్సరమునకు జేయవలసిన పనులు, గడింపబడిన శాసన ప్రతిబింబములు, తాళపత్ర గ్రంథములు ప్రాచీన పరికరములు ప్రకోపయుక్తములోనికి దెచ్చువిధము, సంవత్సర కృషి ఫలితముగా సంచికాప్రకటనము అనునంశములు చర్చింపబడును, మహామండలి సాంతకృషిమునందు ప్రజాదరణపాత్రమై దినదినాభివృద్ధి గాంచుచున్నదని తెలుప సంతోషమగుచున్నది భారతిలో ప్రకటింపబడిన రెండవ బేతరాజశాసనము అతిశ్రమమీద ఈసంఘమువారు గుర్తించగలిగిరి

ఒక సభ్యుడు

విచారకరమగు మరణము

వరంగల్లు ఇంటసకోశాగారము ౧౦ యువతరగతి చదువు జహాంగీరు అనుబాలుడు ఉపాధ్యాయుడు దండింపబడి మరణించెను ఈబాలుడు పరీక్షలు మూడవరమున సైన ఒక బీదవాని కుమారుడు కష్టముల గలిగిగలిగి నాపరంద హెడ్మాస్టరు విచారించెను ఎదొక బాలకుడు ముగల సుంద ఎదివిధము చలియుచున్నది ఈ బెల్ గంటల బాలుడు కొందరు స్థూలముపై కలసి క్లాసులోనికి రారు యుని చదివి పెయ్యనున్ననుపోయిన ప్రాణము జహంగీరును వాలు దుకాచ్చ పవసేమ్పి విచారింపనెంచి ఒక్కట్టి పెట్టి ఈదుకొనుచు పదవరముగ్గను భయమనయారుయిను క్రోధముతో

అంక విశ్రాంతిగోనుటకు కాలముల నేలకరయుచు మరణించెను విద్యార్థులకు లుగాకపోయెను మయయాదం వగల రారు కష్టముమీద కవము జరిగినచు విద్యార్థులు ఉపాధ్యాయులు బాలుల సాములో చిక్కిపోని మల ప్రతిసహాయము నేని చేయబడి ౨ గంటలకు ఎంత బడెను విచారకరమగు బాలకచరి

(భారతి).

గ్రంథాలయముల కుచితము

శ్రీయుత రామదాస కవివర్యునిచే రచింపబడిన ఆంధ్రపదనిధానమును అర్థసహితమను పద్యనిఘంటువు రెండు వేయింపబడినవి ప్రతులు ప్రస్తుతము ఉచితముగా నిడుచున్నారు ఆంధ్ర గ్రంథాలయములకు ఉచితముగా గావలెను మును గలిగిన వారికి ఇంకతో నిజాము రాష్ట్ర ప్రకంపనలతో కవికము గూడ బంపబడును ప్రతులు స్వల్పముగానున్నవి గావున కావలసినవారు తపాలవ్యయములకుగాను అరణాల తపాలబిళ్లలు పంపగోరెదను (ఈయవకాశము నిజాము రాష్ట్ర గ్రంథాలయములకు మాత్రమే)

శ్రీయుత వరదరాజులు
హైకోర్టు వకీలు
హనుమకొండ.

జైలుకొరకు తోట

నాందేడు జిల్లాలోని వతిరాబాదులోనున్న జైలుకొరకు ఒకతోట వేయబడుచున్నది దీనికొరకు భూమి తీసికొనుచున్నారు

ఔరంగాబాదులో ఉర్దూ ప్రయత్నములు

ఇచ్చటిఉర్దూ మహావిద్యాలయముగా జరుగుచున్నది స్థానిక కార్యాలయములకు మూడుదినములసెలవు ఇయ్యబడినది

క్రొత్త రైలుదారి

జిల్లా మందిరాబు రైలు లైను నిర్మాణము త్వరలోనే గంభము కాగలదు ప్రారంభయత్నములు జరుగుచున్నవి మరి సంవత్సరములలో పూర్తి కాగలదు జిల్లా అనునది పూర్ణా హింగోలీ రైలులైను పైనున్న ఒకస్టేషను ఇదిపూర్ణాకు ౩౧ మైళ్ల దూరమునను హింగోలీనుండి ౧౩ మైళ్ల దూరమునను ఉన్నది

నీపండ్లకు ఇప్పుడు పవిధమైన బాధయుండదు

మశేరియావంటి భయంకరవ్యాధి బాధితుడవు గావు. ఏ. అమీన్ కంపెనీ బొంబాయిచే తయారుచేయబడిన



ఆంటి పయోరియా డెంటల్ క్రీం

దంతములను శుభ్రపరచి, చిగుళ్లను గట్టిచేయును.
నెత్తురుకారుటను వెంటనే నిలిపివేయును
ఉపయోగించువిధము మందు సీసా వెంటనే యుండును.

హమీదు అహమదు, ఎక్సల్సియర్ బిల్డింగు, (హైదరాబాదు).

ఒకేఫోనునంబరు [౧౫౨] బట్టలవర్తకులలో మిక్కిలి శ్రేష్ఠమైనవారు పెద్దగాను క్షేమ

యువరపగా

ఆర్. ఆర్. గోపాల్

అలావుద్దీన్ బిల్డింగు పత్తరఘట్టి,
హైదరాబాదు - దక్కను

మావద్ద ఇప్పటి నాగరికతకు తగినటువంటి అరి, కారచోబి, కాద్దాని, బనారసి, కారుదాన షేరసీకార్లరు కేమ్బ్రిచీరలు, అన్ని రకముల వస్త్రములు దొరుకును. ఒకసారి పరీక్ష అవసరము

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హైదరాబాదు బ్రాంచి ఎడ్వైజరీబోర్డు మెంబర్లు

(1) దివాన్‌బహద్దర్ ఎస్ అరవముదయ్యంగారు (చైర్‌మన్)
(౨) ధర్మవీర్ వామనన్నాయక్ గారు
(౩) దేశముఖు పింగిలి కోదండరామరెడ్డిగారు
(4) దిన. ౦ ఇటాలియాగారు
(౫) సేత్. బలదేవదాస్‌గారు

డిపాజిట్లమీద వడ్డీరేట్ల వివరము —

కలారు సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	నూటికి	రూ. ౩౪
కాలి సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	"	" ౩
కలారు కర్రెంటు ఎకౌంట్లు	"	" ౨
కాలీకర్రెంటుఎకౌంట్లు	"	" ౨
ఫిక్సెడ్ డిపాజిట్లు ౧ మాసమునకు	"	" ౩
" ౨ మాసములకు		౩౪
" ౩ మాసములకు	"	" ౩౪
" ౧౨ మాసములకు		౩౪

...పుల సుబ్బారావు (ఏజంటు)

స్థానిక వార్తలు

మైసూరు సంస్థకు ప్రభువుగారి ద్రవ్యసహాయము

శ్రీ. ఘ. వ. ప్రభువుగారు బెంగుళూరునందలి ఇన్ స్టిట్యూట్ ఆను సంస్థకు మూడు సంవత్సరములవరకు ద్రవ్యసహాయము చేయుటకు అంగీకరించి ఫర్మాను జారీచేసిరి. ఇది మైసూరు రాజ్యములోని సంస్థ.

రేడియో కార్యక్రమము

మీలాదున్నబీ పండుగదినమున మహమ్మూద్ షరీఫ్ సాహెబుగారు వినస్రంతివ్వారా ప్రత్యేకమగు కార్యక్రమమును ఏర్పరచిరి. దీనిలో ముఖ్యవిషయములు. ఖుర్ఆనుపఠనము, పైగంబరుగారి జీవితమునుగూర్చి ఉపన్యాసము, పైవిషయమున పద్యపఠనము, ఆశీర్వచనములు, పైగంబరుగారి గుణవర్ణనము.

వివాదగ్రస్తమగుభూమి

మొగల్పురాలోని యొక భూమిని ఆరాయిష్బల్లా (నగరాలంకరణశాఖ) వారుకొనిరి. అదిదేవాలయమునకు కావలయునని హిందువులును, మహమ్మదీయుల మతసాంకారమునకు కావలెనని తురకలును పోరాడుచున్నారు. ఉభయ ఆరాయిష్ బల్లా వారు తుదవిమర్శచేసిరి. ఇంతకుముందేదీనిని రాజాబహద్దరు కోత్వాలుగారును ఆరాయిష్బల్లా నాజిముగారును చూచియుండిరి. ఇంకను తీర్మానము ఏదియుజరుగలేదు.

రాష్ట్రాంతరములో హైదరాబాదీయులగెలుపు

బొంబాయిలోని వ్యవసాయ, పశువైద్యశాలలోని ఆరుమాసముల పరీక్షయందు ప్రశంసనీయముగ గెలుపొందిన హైదరాబాదు విద్యార్థులలో మున్నాఖాన్ గారికి బంగారుపతకమును, రామ్మప్రసాదుగారికి వెండిపతకమును బొంబాయి చీఫింజనీయరుగారు దయచేసిరి.

సింగుహాంగు టూర్నమెంటు

వై. యం. సి. ఏ. వారేర్పరచిన ఈఖేలనపు పోటీలు ౨౧ తారీఖునాడు ఆరంభమగును. దీనిలో అందరును చేరవచ్చును. గెలిచినవారికి వెండిషీల్డు బహుమానము యీయబడును. టూర్నమెంటు కమిటీకి అధ్యక్షులు శెట్టి వెంకటేశ్వర్లు అహిరు సుల్తాను గారు

ఊరేగింపు

మీలాదున్నబీ సంబంధమైన ఊరేగింపు ౧౭ ఆదివారమునాడు సాయంత్రము ౫గం॥ ౪౫ని॥ వేళ మక్కామసీదునుండి బయలుదేరెను. జనులు తండోపతండములుగ నుండిరి. ఒంటెలు, గుఱ్ఱములు వరుసగా నుండెను. విద్యార్థులు పంక్తిలో వారిచేతులలో పచ్చనిరంగుగల జెండాలపైన అరబ్బీమంత్రములను వ్రాయబడియుండెను. కొన్నిటిపైన ఈక్రిందియర్థముగల పద్యము వ్రాయబడి యుండెను.

ఈవుసత్యవంతుల ప్రోత్సహింపలేవు,
వేదుకొనువాడు నైవముగా బాపటంమ,
పలువెక్కిరింతును కొద పరమపురుష.

సర్కారు ఉద్యోగులసాక్ష్యము

సర్కారు ఉద్యోగులను వారివివైరా న్యాయస్థానములకు సాక్ష్యముకొరకై పిలిపించవలసి వచ్చినప్పుడు, వారిసాక్ష్యమునకై ఏర్పరుపబడినతారీఖున సాక్ష్యము జరుగకలిగినా, వాయిదాను సంగతిఆలోచించ వలయుననియు, అట్టిసాక్షులు హాజరైనచో వారిసాక్ష్యము ముందుగా తీసికొని పంపివేయవలసినదనియు, వారి ఉద్యోగకర్తవ్యములకు ఆటంకముకలుగకుండుటకై ఏర్పాటులు చేయవలయుననియు హైకోర్టు సమ్మతించిన న్యాయస్థానములకు గష్టీజారీ చేసినారు.

కర్నాటకజిల్లాల సహకారసభ

ఈసభ షహరకర్ణాటకమునందు సహకారపర పశుపున్నదనియు, నిర్ణీత తారీఖులు నవ్వాబ్ హైదర్ నాజ్ జంగుబహద్దరుగారి యుక్తాలయము ఆలోచించి నిర్ణయించుదురనియు తెలియుచున్నది.

నగలదొంగతనము

పోలీసు (క్రైము) స్టేషనులో పైన్యావ్వ సాలరు వారను మహమ్మదుఖాన్ గారి యింటిదొంగతనము జరిగి ౯౦౦ రూపాయల సొత్తుగలనగలు పోయినవి. పోలీసుకు తెలుపగా యింట్లోని వారికే యీపనిఅని అనుమానముతో చివరకుయిన ఒక్కగదిలోసీపటిలో నగలుదొరకనిచో మర్యాదదక్కదని పోలీసువారు బెదరించిరి ౧౦౦ రు. విలగలనగలు ఆటి బల్లముల అరగంటలోనే కానవచ్చెను. స్త్రీలలోనె యొకరీపనిచేసిరని అనుమానము స్పష్టమయ్యెను. తరువాతత్వరలో మిగిలిన నగలు దొరకెను. తరువాత యింటియజమానుడు నగలుదొరికినవనియు, పోలీసులో పట్టియున్నవలసినవారెవరును లేరనియుచెప్పి పోలీసువారిని పంపివేసెను. పోలీసు విచారణ తువ్వవహారమున కుంచిపనియే చేసినది.

మోటకొట్టుచు చచ్చుట

చిన్నయ్యఅనువాడు జియాగూడెములో బావికిమోటకొట్టపోవుచు తూలిబావిలో పడిచనిపోయెను ‚‚ఆకస్మికత్రోవు" అని పోలీసువారు నిర్ధారణచేసిరి.

తుపాకిదెబ్బకు ౫౦ పిల్లలు వెలువడుట

౧౫ ఆదివారమునాడు ముషీరాబాదులో ఒకయింటియందు కొండచిలువ జైలుదేరినది దానిని తుపాకితో కాల్చి చంపిరి. కడుపుచీల్చగా దానిలోనుంచి ౫౦ పిల్లలు వెళ్లినవట!

మీలాదుసభలో పైగంబరుగారి పవిత్ర చిహ్న ప్రదర్శనము

౧౯ ఆదివారమునాడు పగలు ౧ గంటవేళ ‚‚ముఖ్దర్ మంజిలు" అనుగృహమున ‚‚మహాబూబు మెహిందీ ‚‚వీథిలో ఈసభజరిగినది. దీనిలో గొప్పవారును ప్రభుత్వాధికారులును ఉండిరి. ఉస్మానియా విశ్వవిద్యాలయపు ప్రొఫెసరగు మౌ. అబ్దుల్ ముఖ్దరుగారు పైగంబరు గారినిగూర్చి యొక భావగర్భితమగు నుపన్యాసము కావించిరి. వీరు పైగంబరుగారు దివ్యకాంతివలన ఉద్భవించిరనియు, ఆదము (ప్రపంచమున జన్మించిన మొట్టమొదటి మనుష్యుడు) నుండి అబ్దుల్లా (పైగంబరు గారితండ్రి) వరకు వరుసగా సంక్రమించుచుండెనని వివరించిరి. పైగంబరు గారి ఉత్తమచరిత్రమును ప్రశంసించుచు ఆట్టిచరిత్రమును దృష్టియందిడికొని తమచరిత్రమును బాగుచేసికొనవలసినదని హిందూ గాథామహాపురుషులను ప్రబోధించిరి. ౫౦ టన్నరివరకు ఉపన్యాసము జరిగినతరువాత పైగంబరు గారి స్మరణచిహ్నమగువారి వెంట్రుకను ప్రదర్శించిరి. ఇదిచాల మంచిఏర్పాటులతో ఉంచబడెను. ఎన్నియోరకవస్త్రములతో నిది చుట్టబడియుండెను. తరువాత పవిత్రమగు వెంట్రుకకొరకొక వెండిగోపురము చేయబడియుండెను. ప్రజలందరు జయజయధ్వానములు చేయుచుండగ పవిత్రమగు నావెంట్రుక బయటకుదీసి దానిదర్శన మందరికి చేయించబడెను. ప్రజలు గుంపులు గుంపులుగా దానిని ముట్టుకొనుటకు ప్రయత్నించుచుండిరి తరువాత సభముగిసినది.

(‚‚ముషీరదక్కను" నుండి)

బ్లాకులుచేయు కార్ఖానా

ఈ కార్ఖానాను స్థాపించుటకై అనుజ్ఞపొందిన మౌ॥ అజీముద్దీను సా॥ ఇంతకుపూర్వము సర్కారువారి సహాయముతో రెండు సంవత్సరములు దీనిని నేర్చుకొనియుండిరి. వీరిని ప్రభువుగారిరంగుల పటములు వీరితో వ్రాయించి సర్కారీ కార్యాలయము లన్నిటిలో పెట్టించి ఇదివరకు వీరిని ప్రోత్సహించిరి. వీరిప్పుడు ప్రాన్సుజర్మనీ దేశములకు యంత్రముల కొరకు ఆర్డరు యిచ్చినారట. త్వరలోనే అవిరాగలవు. హైదరాబాదులో అవసరము గానున్న ఈ కార్ఖానా త్వరలో స్థాపింపబడగలదు.

బాలికల ఉన్నత పాఠశాల

కొండాపురము వాస్తవ్యులును విద్యాభిమానులునగు శ్రీయుత కొమ్మిరెడ్డి నారసింహారెడ్డిగారు తమకుమారుని వివాహసందర్భమున ఆడుకుండాపురమునందు ఈపాఠశాల సహాయమునకెల్లిన ప్రతినిధులకు రు ౧౦౦ లు విరాళము దయచేసిరి వీరియభిమానము ప్రశంసార్హము.

కార్యదర్శులు.
బా. ఉ. పా. కమిటీ.
సుల్తానుబజారు.

పింగిలి జనార్దనరెడ్డి స్మారకనిధి

౧౬. ౯. ౪౩ నాటి కమిటీలో ఈక్రింది తీర్మానములు గావింపబడినవి.

౧ వి. లక్ష్మారెడ్డి దరఖాస్తు చదువనైనది గత సంవత్సరమువలెనే నెలకు ౯౫ రూ. కల్లాములు ౧౨ నెలల వరకియ్యబడును. ౫౪ రూ. మొత్తము రెండుకిస్తులుగానియ్యబడును.

౨. బి. నరసింహారెడ్డికి నెలకు ౩౫ పాలీలు యియ్యబడుచుకొని యితడుబీదవాడని మజూరుచేయలేదు. కార్యదర్శి ట్రెసనముకు సంప్రతింపవలెను. మరియు కాలేజీలో స్కాలర్షిప్పుదొరికిన ఇతడి మొత్తమును కోరడని చెప్పవాడు, ఆ దే ప్రకారము మంజూరిచేయనైనది.

౩. ఎ. బి. సర్వారెడ్డి దరఖాస్తు చూడనైనది. ఇతనికి గతసంవత్సరమువలె నెలకు ౫౦ కల్దాములు ౧౨ నెలలకుగాను మంజూరి చేయనైనది. కొనియితడు హిందూ యునివర్సిటీలోని యింజనీరుగుకాలేజీలో ఫేల్ అయినాడు. ఇతని మరల అదే యూనివర్సిటీలో ఆదేకాలేజీలో చేర్చుకొన నట్లైతేనే యియ్యబడును, లేకున్న స్కాలర్షిప్ యియ్యబడదు

౪. యం. కృష్ణారెడ్డి దరఖాస్తుచదువనైనది నెలకు ౪౫ కల్దాలప్రకారము ౧౦ నెలలకుగాను మంజూరియియ్యనైనది.

౫. ఉమాపతిరెడ్డి దరఖాస్తు అంగీకరింపబడలేదు.

౬. ప్రస్తుతానుకు మనరాష్ట్రములో మంజూరి అగువరకు ప్రకృతము కమిటీలో మార్పులు అవసరము లేదని తీర్మానింపనైనది.

రావుబహద్దరు
[ద] యస్. వెంకటరెడ్డి
అధ్యక్షులు

[౧౦వ పేజీ చూడుడు.]

గోలకొండ పత్రిక
(శ్రీభావనామ సం॥ శ్రావణ శు౧౨
గురువారము

జిల్లాలలో క్రొత్త పశువైద్య సౌకర్యము

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము యొక్క పశువైద్యశాఖవారు జిల్లాలలో పశువుల చికిత్స తృప్తికరముగా జరుగుటకై క్రొత్తయేర్పాట్లను చేసినందుకు గ్రామస్థులు కొంతవరకైనను సంతోషించగలరు. ఇప్పుడు ఏమి చేయబడినదనగా, పశువైద్యశాఖా పరిపాలనక్రింద మూడు ప్రాంతములేర్పడినవి. ఇందులో మొదటిప్రాంతమునకు హైదరాబాదునగరము ప్రధానస్థలముగానుండును. ఈ ప్రాంతములో నగరమేగాక అత్రాఫ్‌బల్దా, బీదర్, ఉస్మానాబాదు, మహబూబునగరు, రాయచూరు జిల్లాలు చేరియుండును. రెండవ ప్రాంతమును వరంగల్లుప్రాంతి మన వచ్చును. ఇందులో వరంగల్లు, నల్లగొండ, మెదకు, కరీంనగరు, అదిలాబాదు జిల్లాలు చేరియుండును; ఈప్రాంతమునకు వరంగల్లు ప్రధానస్థలముగానుండును. ఇక్కే ఔరంగాబాదు ప్రధానస్థలముగా, ఔరంగాబాదు, పర్భణి, బీడు, నాందేడు, నిజామాబాదు జిల్లాలనుగలిపి మూడవ ప్రాంతమేర్పరుచబడినది.

ఇంతవరకు పశువైద్యశాఖయనునది ఒకటి యున్నదనియేకాని జిల్లాల ప్రజలకు అది తగినంతఉపయోగించినట్లు కనబడదు. జిల్లాలప్రజలనేకులు తామొంతయత్నించినను తమపశువులు రోగపీడితములై యుండినపుడు వాటికి చికిత్సావిషయమున అవసరమగు సహాయము లభ్యపడుటలేకుండెనని మావద్దకు మొఱలను పంపియున్నవిషయము మా పత్రికాపాఠకులకు తెలిసియేయుండును. పశువైద్యశాఖవారుకూడ జిల్లాలలో పశువైద్యవిషయమున అవసరమైన తక్షణమే సాహాయ్యముచేయుటకు అనుకూలములు లేవని గుర్తించి రెండేండ్లక్రిందటనే ప్రభుత్వమువారికొక స్కీమును పంపియుండిరి. ఇప్పటిరాజాజ్ఞప్రాప్తములు ఆస్కీముయొక్క ఫలితములనియేచెప్పవలెను. క్రొత్తయేర్పాటునుబట్టి పైజెప్పిన ప్రతి ప్రాంతమునకును ఒకనాయబ్ సూపరింటెండెంటు పెద్దఅధికారిగానుండునట. అతనిక్రింద కొందరు వెటరినరీ యిన్స్పెక్టర్లుందురు. ఒక్కొక్కనికి ఒకజిల్లాయో రెండుజిల్లాలో—ఆయా జిల్లాల వైశాల్యమును, పశువుల అవసరములనుబట్టి యని ఊహించవచ్చును—ఈయబడునట. ఈ ఏర్పాటుల ధైర్యముతో సదరు శాఖయొక్క అధ్యక్షుడు జిల్లాలలో ఎచ్చటనైననుసరే పశువ్యాధియున్నచో వెంటనే ఆప్రాంతపు జిల్లాఅధికారికి తెలిపినయెడల వెంటనే సహాయపడునని ప్రకటించుచున్నారు.

వాస్తవముగానైనచో ప్రస్తుత పరిస్థితులలో—అనేకజిల్లాలలో పశువ్యాధి దగ్గఱ దగ్గఱ సంవత్సరము పొడవునను భయము కలిగించుచుండ—ఈమాత్రపు సౌకర్యము చాలునను ధైర్యము లేదు. పశు చికిత్సా యములు తాలూకాకొకటిచొప్పున యుండినచో గాని గ్రామజనులకు అందుబాటులో నుండవు. ... గమనింపదగినదేమనగా, పశాఖలోగాని ... పై భారము ఎక్కువ నుండరాదు. సమర్థులగు క్రిందిమంది అధికారులక్రింద శ్రద్ధతోను తెలివితోను పనిచేయు వైద్యులును, చికిత్సాసౌకర్యములును గ్రామవాసులందరికిని అందుబాటులో నుండుట ముఖ్యము.

విద్యుచ్ఛక్తి గడియారము.

జమ్నలాల్ రామలాల్‌గారు కాచిగూడ రైల్వే స్టేషనువద్ద సొంతఖర్చుతో విద్యుచ్ఛక్తి గడియారము నొకదానిని ఏర్పరచగలనని కొంతకాలముక్రిందట నిజాం రైల్వే ఏజంటుగారికి చెప్పుచు, ఎంతఖర్చు అందులకగునో తెలియజేయవలసినదని కోరియుండిరట. దానికియిప్పుడు ఆఏజంటుగారు జవాబిచ్చినారట "ప్రభుత్వమువారే త్వరలో అట్టిగడియారమును ఏర్పరుచగలరు కాబట్టి మీకు శ్రమఅక్కరలేదు." జమ్నలాల్‌గారు ప్రభుత్వముచే నిర్వహింపబడుచున్న రైల్వేకు ఈధర్మము చేయదలచుటలో ఏమిభావమో తెలియుటలేదు. కాని మేమిపుడు వారికి ఒకమాట సూచించుచున్నాము. విద్యుచ్ఛక్తి గడియారము వారుఏర్పరుచదలచినచో మన నగరములో అట్టిగడియారము అవసరమగు స్థలము లేకపోలేదు. ఇప్పుడు ఈపెద్దనగరమునకు పెద్ద గోపురపు గడియారములు ఏ రెండుమూడుచోట్లలోనో యున్నవి. మాదృష్టికి ఆబిదుబిల్డింగు ఎదుటనుండు చౌరస్తావద్ద అట్టిఅవసరము కన్పించుచున్నది. అక్కడ "యలక్ట్రిక్ క్లాక్ టవరును" స్థాపించుటకు జమ్నలాల్ రాంలాల్‌గారు ప్రయత్నించవచ్చును. ప్రభుత్వమువారు ఈ చోట కూడ అనుమతినీయనిచో ప్రభుత్వమువారే అట్టిదానిని అచటస్థాపించవచ్చును. ఎట్లైనను కాలముయొక్క విలువ సరిగా గ్రహింపబడనిచోట అట్టిదాని అవసరముగలదు.

హైద్రాబాదు ఆంధ్రజన సంఘము

శుక్రవారము ౬ జూలై (౩౧ అమర్దాదు) నాడు సాయంకాలము ౬ గంటలకు మ రా. శ్రీ వెంకటరంగారెడ్డి వకీలుగారి బంగ్లాలో పైసంఘము కార్యనిర్వాహక వర్గపు క్రొత్తఎన్నికలు జరుగును. మెంబర్లందరును అభిమానముతో జ్ఞాపకముతో తప్పకుండా సకాలమునకు రా బ్రార్థితులు.

సు॥ ప్రతాపరెడ్డి
అధ్యక్షుడు

కాలమాన నివేదిక

౧౧ అమర్దాదు ౧౩౪౩ ఫ. తో ముగియువారము

శీతోష్ణస్థితి

ఈవారమంతయు వర్షము కురియుచుండెను; కొద్దిగా కొన్నిచోట్లను మధ్యరకముగా కొన్నిచోట్లను కురిసినది. మొత్తముమీద రాష్ట్రమునకంతయు సరాసరి ౦.౫౦ అంగుళముల వర్షము కురిసెను. మొత్తముమీద చూచినచో మరట్వాడా జిల్లాలకు కొంతవరకు ఉపయోగకరముగా వర్షము కురిసెను. తెలంగాణాజిల్లాలకు చాలాతక్కువ, హైదరాబాదులో అన్నిచోట్లకంటె ఎక్కువ (అనగా ౫.౧౧ అంగుళములు కురిసెను. ... నిజామాబాదులో అన్నిచోట్లకంటె తక్కువ (అనగా ౦.౦౧ అంగుళములు) వర్షము కురిసెను. కొద్దిగా మబ్బులు వేసియుండెను. గాలి విశేషముగా కొట్టుచుండెను.

పైర్లు

... యు కోతలు పూర్తియైనవి. ఖరీఫు ఆబీభూములు పంటలకు సిద్ధము చేయబడుచున్నవి. ఖరీఫు కరీంనగరు, మహబూబునగరు, నల్లగొండ, ఔరంగాబాదు, రాయచూరు, బీదరుజిల్లాలలో కొలదిచోట్లలో విత్తుట ప్రారంభమైనది.

నీరు, మేత

త్రాగుటకు నీరు ఆదిలాబాదు, మహబూబునగరు, నల్లగొండలలో కొలదిచోట్ల తక్కువగుటచే కష్టముగానున్నది. గుల్బర్గాజిల్లాలోను యిబ్బందిగలదు. వరంగల్లు, ఆదిలాబాదు, మెదకు, మహబూబునగరు, నల్లగొండ, ఔరంగాబాదు, ఉస్మానాబాదులలోను కరీంనగరములోను పశువుల మేత చాలుటలేదు. పశువులవ్యాధి కరీంనగరు, నిజామాబాదు, ఔరంగాబాదు, నాందేడు, గుల్బర్గా, ఉస్మానాబాదు, రాయచూరు జిల్లాలలో అక్కడక్కడ యున్నది.

ధాన్యముల ధరలు

గోధుమలు, బియ్యము, జొన్నలు వీటిధరలు విల్కడగానుండెను.

గోధుమలు	హాలీ రూ	౧కి	౧౪	శేర్లు
బియ్యము	,,	,,	౧౪	,,
జొన్నలు	,,	,,	౧౬	,,

హైద్రాబాదు జననమరణములు

హైద్రాబాదు మునిసిపాలిటీకి లోబడిన నగరప్రదేశములో ౩ అమర్దాదు ౧౩౪౩ ఫ. మొదలుకొని ౯ అమర్దాదు ౧౩౪౩ ఫ తో అంతమగువారములో మొత్తము ౧౧౪ మంది మరణించిరి. ౯౭ మంది జన్మించిరి. ౨ మంది స్ఫోటకమువలనను, ౨౨ మంది సెగ్గుదగ్గులవలనను ౩౭ మంది మలేరియావలనను, ౭౬ మంది యితర వ్యాధులవలన ౪ మంది ఆకస్మిక ప్రమాదములవలనను, ఒకరు పాముకాటువలనను, ఒకరు ప్రసవబాధవల్లను మరణించిరి. ౫౫ మంది పురుషులును, ౪౨ మంది స్త్రీలును జన్మించిరి

ఆసాము నందతివృష్టి

బ్రహ్మపుత్రి పొంగుట, డిబ్రుగర్ నీటమునుగుట

ఈమధ్య అసామునందు గలిగిన అతివృష్టివలన అసాములో చాల భాగములందు వరదలేర్పడెను. బ్రహ్మపుత్రనదికి వరదలువచ్చెను. డిబ్రుగరుపట్టణము నీటిలోనున్నది. తంతితీగలుకూడ తెగిపోవుటచే ఎగువ అసాముసంగతి తెలియుట కవకాశమే లేకపోయినది. గౌహతి బ్రాంచిరైలులో వరదల నీటియిబ్బందివలన పాండునుండి మనిపూరు రోడ్డువరకు, బదర్పూరునుండి లంకింగువరకు రాకపోకలులేవు. షిల్లాంగు వీధులలోను ప్రభుత్వ కార్యాలయములలోను మోకాటిఎత్తు కలదు. మణిపూరు మహారాజుగారి పశువుశాల మునిగిపోయి ఏనుగులు, గుఱ్ఱములు కొట్టుకొనిపోయెను. షిలాంగువద్ద కపిలీనది, సర్మానది, వరదలలోనేయున్నవి. షిలాంగువద్ద త్రాటివంతెన కొట్టుకొనిపోయెను. ౬ మనుష్యులు నష్టమైనట్లు తెలియుచున్నది. ఉత్తరషిల్హెటు, కాశీహిల్సు ట్రాక్టు, లుషాయిహిల్సు, అసీర్ ప్రాంతములలో విపరీతమైన వరదవచ్చెను. ౨౨ వ తేది కలకత్తాలోకూడ విపరీతముగా వర్షించెను. వీధులన్నియు చెరువులాయెను. ట్రాంబండ్లు బస్సులు ఎక్కడివక్కడే నిలచిపోయెను

(ఎనిమిదవపేజి చూడుడు)

నిజాము రాష్ట్ర గ్రామ సమస్యలు

సురవరము ప్రతాపరెడ్డి

దేశ భాషలలో ప్రచారము చేయవలెను
ప్రభుత్వము వికేంద్రీకృతము కావలెను
గ్రామములే ప్రభుత్వ జీవనాధారము
గ్రామ జనాభివృద్ధియే దేశాభివృద్ధి

వెనుకటి వ్యాసములో గ్రామజనుల కష్టములు ఇబ్బందులను గురించి కొంత వెల్లడించి యుంటిని. ఆయిబ్బందులు తొలగించుటకు మార్గమేదియో యాలోచింతము.

కొందరిట్లందురు. ప్రభుత్వమువారు పల్లెటూరి వారి కొరకని పెద్దపెద్ద చెరువులు కండిపేట, నిజామసాగరము లను కట్టించినారు కదా! యిది సామాన్యవిషయమా! యని యందురు. నిజమే. కాని తెలివిలేని జనులు నిజామసాగరము క్రింద వేనవేలకొలది యెకరముల భూమి సిసుకే యిచ్చెదమన్నను వింకను తీసికొనకుండి యున్నారు. మరియు అర్నూరు సంగిశాలాకాలో వేనవేల యెకరముల భూమి రాజీనామా చేయుచున్నారని పత్రికలలో చదివితిమి. అయినను చెరువులు కట్టించినంతమాత్రమున నే గ్రామములన్నియు వృద్ధికి వచ్చుననుట సమంజసము కాదు. అసలు కావలసినదేమన నూతనదృక్పథము (New angle of vision) ప్రజలును ప్రభుత్వమును పరస్పర సహకారము (Mutual Cooperation) కాంక్షించుకొనవలెను. పరస్పర సహకారములో ప్రజలు స్వార్థాన్ని వదలిన వారికొక శక్తి యుండవలెను. ప్రభుత్వమునకు ప్రజల పై విశ్వాసముండవలెను. ప్రజలకు ప్రభుత్వము పై భక్తి యుండవలెను. ప్రజలలో సహకార శక్తి శూన్యము. కారణమేమన మన రాష్ట్రములో విద్యావంతులు నూటికి మూడుగురే. ఇప్పుడున్నగుటు. అందు హిందువులలో విద్యావంతుల సంఖ్య యింక తక్కువ. ఖాస్గీపాఠశాలల పై సుగ్రీవాజ్ఞయున్నది. సభలపై నొక బ్రహ్మాస్త్ర ముండనే యున్నది. ప్రభుత్వగ్రంథాలయములు నగరమందొకటి తప్ప మరెక్కడను (బహుశా జిల్లాలలో) లేవేలేవు. ప్రభుత్వమువారు ప్రకటించు గస్తీలు, వారపు గ్రంథములు, యావత్తు ఉర్దూలో. అధికారులలో నూటికి తొంబదుగురు ప్రజలభాష తెలియనివారు. ముల్కీ అధికారులు కూడ తక్కువ. ఇక సానుభూతి యెట్లేవచ్చును. అధికారులు హిందూస్థాని వారైనను పల్లెటూరివారు వారిని విలాయతి „లాట్ సాబుల”ను జూచినట్లు చూతురు.

కావున పరిస్థితులను దృష్టియందుంచికొని నేను క్రింది సూచనలు చేయుచున్నాను.

(౧) ప్రభుత్వమువారు దేశభాషలకు ప్రాధాన్యమియ్యవలెను. మిడిల్ తరగతివరకు దేశభాషలందు నిర్బంధముగా విద్యచెప్పింపవలెను. ప్రైమరీవరకు ఉచితముగా విద్య చెప్పించవలెను. అధికారులను తాము హుకుము చేయువారు కాక జనులయొక్క సేవకులమని జ్ఞాపకముంచుకొనునట్లు చేయవలెను. ప్రజలపక్షమునవచ్చు ఫిర్యాదులను వెంటనే విచారించవలెను.

(౨) నగరములో రోడ్లపై ప్రవహించు ధనప్రవాహమింక ఆరికట్టవలెను. ప్రభుత్వమిప్పుడు నగరమందే కేంద్రీకృతమైనది (Centralised) గ్రామములన్నియు నగరమునకు సేవకులు. గ్రామముల ద్రవ్యము నగరమునకే వ్యయమగును. అట్లుగాక ప్రభుత్వము „వికేంద్రీకృతము” (Decentralised) కావలెను. గ్రామమే ముఖ్యకేంద్రము కావలెను. నగరములో వచ్చు మునిసిపాలిటీ ద్రవ్యమే నగరమునకు వ్యయము చేయవలెను. ఏగ్రామములో వచ్చుపన్ను లోకల్ ఫండు యావత్తు ఆ గ్రామముపైననే ఖర్చు పెట్టవలెను. అట్లు చేసిన ప్రభుత్వపు మిలిటరీ పోలీసు, అదాలతు, తామీరాత్ మున్నగు ఇతర శాఖలు ఎక్కడినుండి తేవలెనందురేమో. మన దేశములోవచ్చు ముఖ్యాదాయ శాఖలివి.

మాల్గుజారీ (భూమిపన్ను)	రూ
ఆబ్కారీ.........	రూ
కరోడ్గిరీ	రూ
అడవి, స్టాంపు శాఖలు }	రూ
[illegible]	రూ

కావున వినియోగమునకు గ్రామములకై వ్యయము చేయునది ఒక్క మాల్గుజారీ ఆదాయము మాత్రమే.

(౩) ప్రతి తాలూకాకు కొన్ని డాక్టర్లుండవలెను. ఇద్దరు ఆయుర్వేద, యునానీ, వైద్యులకు సహాయము చేసి (Aided) యుంచవలెను. ఇట్టి వైద్య సహాయార్థము తాలూకాను నాలుగు కేంద్రములుగా భాగింపవలెను. ఈ వల్లరు వైద్యులు కేవలము రోగులకు మందిచ్చి వారిని చంపుటయో బ్రతికించుటయో చేయుటమాత్రముతో తృప్తి కొందకూడదు. వారు గ్రామగ్రామము పలుమారు తనిఖీ చేసి ఇంటిలో సంపు గుంటలు నవ్వుటను మానకలిపించుట. సటిని పరీక్షించి సలహాయిచ్చుట, గ్రామ పారిశుద్ధ్య విషయములో శ్రద్ధతీసికొనుట, జనులకు లాంతరు యుపన్యాసములు దేశభాషలలో నిచ్చి యారోగ్య విషయములు బోధించుట గ్రామ గ్రామమందు గ్రామముయొక్క కనీసము ఒక ఫర్లాంగులోపల పెంటలు నుండనీయకుండుట. గ్రామజనులకు ఫీలనారము, విశోధారము సలము తేర్పాటు చేయించి వానిని తనిఖీ చేయుట. సివన్నియు వారిజిమ్మా చేయవలెను.

౪. ప్రతి గ్రామముయొక్క పటేలు పట్వారీలకు గ్రామ పారిశుద్ధ్యము విషయములో నధికారము లియ్యవలెను. గ్రామములో పెంటల నెత్తించి వేయుటకు, ఇండ్లముందు మలమూత్రములను చేసినవారికి బాలురైనవారి తల్లిదండ్రులకు జుర్మానా విధించి తమ సర్కిల్ డాక్టరుకు తెలియజేసికొనుచుండవలెను. బావులను త్రాగుటకు తప్ప యితరవిధముల దుర్వినియోగము చేయువారికి జుర్మానా విధించుటకు గ్రామాధికారులకు హక్కుండవలెను.

౫. ప్రతి గ్రామములో నొక పంచాయతిసభ యుండవలెను. ఆసభా పక్షమున నొకపంచాయతీ కోర్టు స్థాపించవలెను. ఇది ఎన్నికలచే నిర్ణయింపబడవలెను. ఈకోర్టు తరపున గ్రామములోని వివిధ వివాదములు చాలవరకు పరిష్కారము కావలెను. దివాని కేసులలో ౨౦౦ రూపాయీలవరకే పంచాయతీకోర్టుకు తీర్మానించు నధికారముండవలెను. దీనిపై జిల్లాజిల్లాపై హైకోర్టునకు మురాఫా అధికారముండునట్లు నిర్ణయించవలెను. అయితే ౨౦౦ రూ వర కధికారమిచ్చిన పల్లెటూరులలో న్యాయము జరుగునా యనవచ్చును. స్థానికులే తమస్థానమందలి వివాదముల న్యాయాన్యాయముల గురించి పరిష్కరించుకొందురు. అబద్ధములు చెప్పినవారిని ఛీ కొట్టుదురు. కాని మనకోర్టులలో నెంత న్యాయము జరుగును? అక్కడ న్యాయాధికారులు ధర్మాసనములో కూర్చుని శాస్త్రమనచింత చేసి బండెడుపుస్తకములు తల్లకిందు చేసి మాత్రము అంత యన్యాయమే చేయుదురా? అదైన అనేక ఖూని కేసులలో చేసినవా డెవడో నిర్ణయించజాలకున్నారేల. బొమ్మి యుద్ధములో (బల్వా) తలలుపగిలినవారి నేమో పగుల నేసగిరెను. దొర్జన్యము చేసినవారు వీరేయని పోలీసులు ఖల్లగుద్ది చెప్పుచున్నారు. వకీల్లు జాతికోడిపుంజులవలె పోటీలు నిక్కించి బిగుసునాట్యము చేయుచు గొంతుచించుకొని వీరే మరివీరే నేరములని ముక్త కంఠముతో చెప్పుచున్నారు. సాక్షులు చూపించుచున్నారు. కాని న్యాయాధిపతి యనేకమారులు నేరస్థులను „బరీ” „రహా” అనుచున్నాడు. మరియు కోర్టు వ్యవహారములు ధనికులకే. బీదవారికి కాదు. కావుననే („జో జీతా వో హరా జో హారా వో మరా”) ఎవడు జయించునో వాడోడినవానికి సాటి „ఎవడోడునో వాడు పిసుగతో సాటి” యని సామెతయైనది. కావున పల్లెటూరి వారన్యాయము చేతురని భయములేదు: పల్లెటూళ్లలో నెందరు సత్యాద రాముల్లున్నారో యెవరికెరుక. మిణుగురు పురుగుల రాళ్ల మెరుగు పెట్టినట్లు వజ్రములు బయటపడును. ఈ పంచాయితీకోర్టుకు ఫౌజ్దారీ విషయములో ౧౦౦ రూ లోపల జుర్మానా కేసులు, న్యూసెన్సు (Nuisence) కేసులు, మన్నగునవి తీర్పుచేయుట కధికారముండవలెను.— ఈ సంబంధమున నొక పంచాయతీ భాషను త్వరలో గావింపవలెను. సభాభూమ ప్రతిష్టించిడియో భాషలను నకలుగా కన్నమగాదా యుండికూడ ప్రజానాయకులనొగూడి సంప్రదించి దేసిన మనరాష్ట్రమునకు పనికివచ్చునట్టి పంచాయితీ భాషా నేర్పడగలదు.

౬. నగరములోవలె ప్రతి గ్రామములోను నూతనముగా నిర్మాణములు కావలెను. నాయకత్వ ప్రాయమున మన గ్రామము లన్నియు మొదలు పడగొట్టింపవలెను. ఏవో పెద్దబంగ్లాలు వదిలి తక్కిన ప్రాతయిండ్లు గుడిసెలు అన్నియు పడగొట్టవలెను. పెద్దపెద్దవీధులు, కాలువలు, ఏర్పాటుచేయవలెను. ప్రతియింటికిని బయలులోపల యంగణముండవలెను. ప్రతి గ్రామమునకు రెండుబావులైన త్రవ్వింపవలెను. ముఖ్యముగా హరిజనులకొక బావియుండితీరవలెను. గ్రామముచుట్టును ౧౦౦౦ గజముల యావరణములో నేపెంటలును ముళ్ళీయు నుండరాదు, అబయలులో చెట్లు వేయుంచవలెను. గ్రామమునకు రెండుదిక్కులలో రెండురెండు యెకరముల భూమి బయలుచేసి యుంచవలెను. అందు గ్రామజనులు బాలురు ఆడుకొనుటకు విహారము చేయుటకు అనుకూలము లేర్పరచవలెను. ఒకదిక్కున స్త్రీలును ఒకదిక్కున పురుషులును ఉపయోగించుట కేర్పాటు చేయవలెను. గ్రామముయొక్క నాలుగు దిక్కులలో పాయిఖానాలు [illegible]వలెను. ఈపాయిఖానాలు నగరమందలి పాయిఖానాల వలె నుండరాదు. పెంటలకవసరమైన పాయిఖానాలు [illegible] పనికివచ్చునట్లుగా నేర్పాటు చేయవలెను [illegible] భాగములను కల్పియుంచవలెను.

(౭) గ్రామగ్రామమునకు వర్షాకాలములో మారిపోని రాగిబురద పెట్టి బండ్లుపోవునట్లుగా జేయుము. ప్రతి గ్రామము చుట్టును మంచిరోడ్డు వేయించవలెను. గ్రామమునుండి కొంతదూరమువరకు రోడ్డు వేయించవలెను. గ్రామగ్రామమునకు రోడ్లువేయించుట సాధ్యముకాదు కాని ప్రతి గ్రామమునకు పోవుబాటల యొకతూరి తనిఖీ వేయించవలెను. వాగులపై చిన్నవంతెనలు [Culverts] వేయించవలెను. మిట్టతగ్గులు వాటుపడు [బండ్లుక్రిందబడు] సలములను సవరింపవలెను. బాటలలో నెచ్చటెచ్చట రాళ్లు గుంటలు చెట్లుచేమలుండునో నవన్నియు తీసివేయించి బాటలు సవ్యముగా జేయవలెను. ముఖ్యమైనట్టి వ్యాపారస్థలములకు, సంతస్థలములకు పోవునట్లు రోడ్లువేయింపవలెను.

తెలంగాణాలో రైలు మార్గములు తక్కువ. మొన్న మొన్నవచ్చిన నిజామాబాదు ప్రోఖాములు రైలు లేకుండిన నొక్క ఓరంగలుకుమాత్రమే రైలుకలదని చెప్పవలసియుండెడు. ఇప్పుడు మహబూబునగరము కలిగినది. కాని మెదకు, ఆత్రాపుల్లా, కరీంనగరు నల్లగొండ—యివన్నియు మచ్చి తెలుగుజిల్లాలు. విటికి రైలుమార్గములు లేనేలేవు. మన రాష్ట్రములో ప్రతి జిల్లా హెడ్క్వార్టరుకు రైలుస్టేషను నేర్పాటుచేయుట మన ప్రభుత్వమునకు యావశ్యకముగా నుండవలెను.

[౮] ఇకటపాసంగతి. గ్రామజనులకు టపాయెందుకు వారికి చదువురాదుకదా? వారికి వ్యాపారమా రాజ్యాంగమా ఆనియందురు? అనగా వారు మనుష్యులే కారని ప్రశ్నించుట? అదియు ప్రభుత్వమునకు గౌరవము కలిగించునది కాదు. చదువురానివారికికూడ టపా యవసరమే. ప్రతిగ్రామములో నలుగురైన చదువు వచ్చినవారుందురు. వారికైనను టపాసౌకర్య ముండవలెను, నగరములలో ప్రతిదినము మూడునాలుగుమారులు టపాలు వచ్చిపోవుచుండును. గ్రామాలనుండి వచ్చినవస్తువుల నిచ్చిపోవుచుందురు. గ్రామములలో దినమొకమారైన నీల టపావచ్చి పోకూడదు. హైదరాబాదు నగరములో మస్జిదులో బి.ఏ. లో స్త్రీ లెందరు చదువుచున్నారు. ఇతరోద్యోగములో చదివిన వారికి పదిమందిప్రొఫెసర్లు పెద్దపెద్దబంగ్లాలు పనిచేయుచున్నారా? పెద్ద గ్రంథాలయమా! వానిని చూసికొని పోవుటకు మోటరా? యివన్నియు నవిరసముట వేనవేలు ఖర్చు పెట్టవచ్చునట కాని నెలకు ౧౦౦ రూపాయలిచ్చి యొక గ్రామమునకు టపావారును పంపుట కష్టమా? నష్టమా! మన రాష్ట్రములో టపాయేర్పాటులలో తక్షణమే అనేక సవరణములు కావింపవలెను. నాగరిక లక్షణమున కిప్పుడుండు పద్ధతి పనికిరాదు.

[౯] ప్రతిగ్రామము వరకు తరబీయతు పొందిన మంత్రసానియుండవలెను మంత్రసానులకు తమ మాతృభాషలో నేర్పవలెను. మరియు వారికుచితముగా వేతనమునిచ్చి నేర్పించవలెను. ఇట్లుకొంతకాలము జరిగినతరువాత అనుభవము పొందిన స్త్రీలు ప్రసవించునప్పుడు తామే చేయించుకొని తమకు తరబీయతు పొందుటకై వత్తురు. మనరాష్ట్రములో మిస్ మేయో వ్రాసిన కష్టకథలు చాలవరకు జరుగుచునేయున్న

వి. కావున ఇట్టి దురాచారములు పోవుటకును తల్లులు పిల్లలు క్షేమముగానుండుటకును మంచియావశ్యకత కలదు.

ఇది నాకుతోచిన కొన్ని సూచనలు.

అయితే

దీనికంతయు డబ్బెక్కడిదయ్యా యని యందురు? నగరములో అరాయిషిబల్దా కెక్కడనుండి ద్రవ్యము పుట్టు చున్నది. సిమెంటుయింట్లు కట్టుటనుండి డబ్బుదొరకుచున్న ది. ఉస్మానియా యూనివర్సిటీ దివ్యభవనములకు కోట్లకొలది ద్రవ్య మెచ్చటనుండి వచ్చుచున్నది. దేశాభివృద్ధి యిటి కె గచ్చురాళ్లలో నున్నదా లేక మనుష్యులలో నున్నదా? కాలేజీ చదువుచదివిన గ్రాజ్యేట్లు బ్రిటిషుఇండియా దేశమున కు లాభము కలిగించుచున్నారా? నష్టము కలిగించుచున్నారా? నేటి గ్రాజుయేట్లలో నూటికి ౯౯ మందికి నెలకు ౩౦ రూపా యీలు సంపాదించు నుపాయము తెలియదు కాని మేస్త్రీలు వడ్రంగులు, ముతాద్లు నెలకు ౩౦ రూ కు పైగా సంపాదిం చుచున్నారు. సర్కారీ యుద్యోగముల షికారీతప్ప యీ గ్రాజుయేట్ల కింకేమియు తెలియదు. మనరాష్ట్రములో నిట్టి గ్రాజుయేట్లను సిద్ధముచేయుటకై ౩ కోట్లు తుదకు ౫ కోట్లగు నేమో— ఖర్చుపెట్టి యింద్రభవనము నిర్మించుట లాభమా లేక గ్రామములలోని జనులను పైసూచించినవిధముగా నభి వృద్ధికి తెచ్చుట లాభమా?

మరియు గ్రామములలో పైసూచనలాకేసంవత్సరమున పూర్తికావేరవు. రష్యాప్రభుత్వమువలె ౧౦ ఏండ్ల ప్లాను వేసి చేయవలసిన పనులివి ఇట్టిసౌకర్యములు గ్రామజనులకు కల్పిం చుట యవసరమా లేదాయని విచారించుటకొక పబ్లికుకమి షను యేర్పాటుకావలెను. కొలిన్సుగారు వ్యాకియాచార్యము తో నిజామురాష్ట్రపు ఆర్థికస్థితిని గురించి చారింపజేసి కొ న్ని గ్రంథములు ముద్రించియున్నారందులో సూచినను గ్రామ ములలోనుండు దుస్థితి వెల్లడియగు.

ఈవ్యాసమును ముగించుటకు పూర్వము ప్రజలసహా కారమును ప్రభుత్వమువా రవశ్యముగా కోరవలెనని మరల సూచించుచున్నాను, హైద్రాబాదు రాష్ట్రీ ఆంధ్రజన కేంద్ర సంఘమువారు యింతవరకు చేసినకృషి చాల యుత్తమముగా నుండెను. గ్రామములలో కొందరధికారులు కోమట్లనుండి సామానులు తీసికొని పైకమియ్యనందున కోమట్లసంఘము లేర్పాటు చేయబడెను సంఘోద్దేశములేనున కోమట్లు దొంగ తూకములు దొంగసేరులుంచగూడదు. ధర యొకటే యుండవ లెను. ఆరోగ్యభంగకరమగు చెడుపదార్థము అమ్మకూడదు. అ ధికారులుగాని యెవ్వరుగాని వారిని బలవంతముచేసి ఉచిత ముగా సరకులిమ్మనిన నియ్యకూడదు. ఇవియాసంఘములయు దేశములు అదేవిధముగా గ్రామములలో మాలమాదిగుల వెట్టి చాల ఘోరముగా నున్నది. వారినుండి పనిచేయించుకొని యాకీకులు సర్కారీ అధికారులు గ్రామాధికారులు ఫర్మాను లకు వ్యతిరిక్తముగా కూలీయియ్యరని ఫిర్యాదులు వచ్చెను. అందుచేత వారికి ఫర్మానులు బోధచేయబడెను ఈరెండు కా ర్యములు మంచివో చెడ్డవో యూహించుడు కాని యదేమి గ్రహచారమో కేంద్రసంఘమువారు పోటీ ప్రభుత్వమును (Parallel government) స్థాపించుచున్నారని పో లీసువారు రికార్డులువ్రాసి పెట్టుచున్నారట' ఇట్టి అవిశ్వాస ముచే ప్రేమకై (జీతము, వకీషాలకుకాదు) సేవజేయు ప్రజా నాయకులకు మంచి ప్రజాసేవజేయ కుతూహలమెట్లుండును. గ్రంథాలయములపై నిగాని యుంచవలెననియు, వకీళ్లపై ని గ్రాని యుంచవలెననియు ప్రభుత్వాగక్షి ఉన్నదని సభలలో నుపన్యసించుటను వినినట్లు నాకు జ్ఞాపకమున్నది. ఇది నిజ మేయగుచో నిక ప్రజలకు ప్రభుత్వమునకు సహకారమెట్లు కుదురును.

గ్రామములే ప్రభుత్వ జీవనాధారము గ్రామములే ప్ర భుత్వపీఠ స్థిరత్వమునకు కారణములు గ్రామజనుల యభివృద్ధి యే దేశాభివృద్ధి వారి సౌఖ్యమే దేశమునకును, ప్రభుత్వము నకును క్షేమదాయకము. మన రాష్ట్రములో హైద్రాబాదు, సి కింద్రాబాదు, ఔరంగాబాదు, రాయచూరు, ఓరుగల్లువం టి ఐదారుమాత్రమే పట్టణము లనిపించుకొన్నవి. తక్కిన వన్నియు గ్రామములే, గ్రామములలో నూటికి ౯౦ మంది ని వసించుచున్నారు కావున వారియందు నూటికి ౯౦ వంతు దృష్టిపోవించవలసి యున్నది. మాకు తోచినట్లు శంకములు పూరించుకొనినారము. వినెడివారున్నారో లేదో!!

(అరవపేజీ తరువాయి)

పాట్నా చుట్టుప్రక్క ప్రాంతాడి నదులుపొంగుటచే విపరీ తముగా జలమునిలచెను, భూకంపము తర్వాత కొంగుచేయబ డిన కొన్నిరోడ్లు మరలనీటిలో మునిగినవి. చాలగ్రామములను నీరుచుట్టియున్నది.

ఎగువ బర్మాలోకూడ విపరీతముగా వర్షించినందున వరదలుకలిగెను, మిాజ, పెజ్యా స్టేషనులమధ్య రైల్వేలైనుపై నాల్గడుగులనీరు కలదు.

ఆసాములో ప్రజలకు సహాయము ప్రారంభింపబడెను.

గోజుకరోజుకు ఘోరవార్తలు లోపలిజిల్లాలనుండి అధికముగా వచ్చుచున్నవి. సొత్తుఖాలి. కుల్పి, చాపన్మఖు, బండింగ్ చోట్లలో యిండ్లు, మనుష్యులు సొత్తు అధికము గా నష్టమైనది. రైలుమార్గములు పాడైనవి. సుకాంగంజ పట్టణమంతయు కొండలమీాదినుండి దూకిన ప్రవాహములో మునిగిపోయినది. చుట్టుప్రక్కల పల్లెలన్నియు మునిగియు న్నవి. యిప్పటికి ప్రవాహమునుండి తప్పించుకొనిన వారంద రు చెట్లపై నివాసము చేయుచున్నారు.

కామరూపజిల్లాలో ౩౦ గ్రామాలు నీటిలో మునిగియు న్నవి. ఒకపడవ నదిలో మునిగిపోవుటచే ౮ మంది మునిగి పోయిరి. ఒకరు సంరక్షింపబడెనుకాని, మిగతవారు కనబడు టలేదు.

మహాత్ముడు

మహాత్మునిపై వేయవలెనను ఉద్దేశ్యముతో వేయబడి న బాంబునుతెతప్పి మహాత్ముడు తప్పించుకొనగల్గుటచే దేశ మంతయు సంతోషించుచున్నది. పత్రికలును ప్రజలును బాం బువేసినవారెవరో వారిని తీవ్రముగా దూషించుచున్నవి. ఆం గ్లో యిండియను పత్రికయగు మదరాసు మెయిలు పత్రికకూడ "ఇండియాలో ఎవరైనను, ఏవర్గస్తులైనను, ఏమతస్థులైనను గాంధిమహాత్మునికై ఉద్దేశించబడిన బాంబు గాంధిగారిని చెరలేదని సంతోషింపగలరు" అని వ్రాసినది. దేశనాయకులు పలువురు కాంగ్రెసువారలును, మితవాదులును కూడ సనాత నుల పిచ్చితనమేగనుక ఈబాంబు దురంతమును ప్రేరించి యుండుచో చాలాసిగ్గు మనుచున్నారు. గాంధిమహాత్ముడు అసోసియేటుడు ప్రెస్సు విలేఖరితో "ఎంత దుర్మార్గమును నాకు చేయదలచినను నన్నది నేను సంపూర్ణముగా మంచిదని మనసారనమ్మిన మార్గమునుండి తప్పజాలను. సంస్కార ప్రాణము వదలుటకు సంసిద్ధుడుగా నుండనిది ఏసంస్కార ముగాని నెరవేరలేదు నేను దేవుడు శక్తివంతుడని నమ్మినా డను. ఎంతకాలము ఆదేవుడు నాదేహము ఉద్యమమునకు అవసరమని తలచునో అంతకాలము ఆయన నన్ను రక్షించ గలడు. నాశరీరమువలన ఆయనకు ఉపయోగము లేనినాడు ఈప్రపంచములో ఎంతటి సంరక్షణయైనను అకుపద్రవమును ఆపజాలదు. ఈదేశములో బాంబును కోటుచిక్కినచో, అది దేనికి ఉపయోగింపబడినను, అంతటితో ఆగిపోదు."

గాంధిమహాత్ముడు బాంబు దురంతమునకు వెనరక మునిసిపలు హాలులో జరుగవలసిన కార్యక్రమము జరిగి తీరవ లయునని, పోలీసువారు యిటునట్టు పహారాకాయుచుండ గా మహాత్ముడు వినతిపత్రమును ధనమును స్వీకరించినపిమ్మట వెడలిపోయెను. మహాత్ముడు తనఉపన్యాసములో బాంబువి షయమును పేర్కొనలేదు. జూను ౨౫వ తేది ౧౧ గంటల కు మహాత్ముడు అహమదాబాదుకు బయలుదేరిపోయెను. గాం ధిగారు ౨౭వ తేది అహమదాబాదుచేరిరి. సనాతనులు కొం దరు నల్లజండాలతో గాంధి మరలిపొమ్ము అని పెద్దకేకలవే యుచుండగా పోలీసులు వారిని తరిమివేసిరి. పూనాదురంత సందర్భమున పోలీసులు ౫ మందిని అరెస్టుచేసియున్నారు వారిని విచారణ ముగియునంతవరకు జైలులో నుంచినారు.

హైద్రాబాదు బజారుధరలు.

[కొడారపులక్ష్మీనరసయ్య ఉస్మానగంజ,

2 8—6—1934

		రు	అ
	పల్లా 1 కి	రు	
గోధుమలు:—జెలాల్యా	మొ	12	4
	వరకు	12	8
బియ్యము:—దొడ్డవి	మొ	10	8
,, నాసకరాంలు కొత్తవి	మొ	12	0
	వరకు	11	12
డిటో పాతవి		13	0
,, క్రిచిసాంబారులు కొత్తవి		12	8
డిటో పాతవి			0
,, రామసాగరాలు కొత్తవి	మొ	15	0
డిటో	వరకు	00	0
కందులు	పెద్దవి	10	8
	చిన్నవి	10	0
	వరకు	0	0
కందిపప్పు పెద్ద	మొ	14	12
	వరకు	14	8
చిన్నవి	మొ	13	12
	వరకు		
పచ్చపెసలు		9	0
	మొ	0	0
పెసలపప్పు		13	8
	వరకు	0	0
నల్లపెసలు		6	8
	వరకు	0	0
మినుములు		8	0
	వరకు	8	4
మినపపప్పు		14	0
	వరకు	14	8
ఉలవలు		5	4
	వరకు	5	8
జొన్నలు		9	0
	వరకు	9	8
శిరిసెనగలు		12	0
వుప్పు		12	0
తవుడు		3	0
	వరకు	0	0
పత్తిగింజలు		6	4
	వరకు.	6	8
అలచందలు		9	4
అనుములు		8	0
బటానాలు		7	15
బెల్లము	మొ	19	0
	వరకు	20	0
ఎఱ్ఱచక్కెర	మొ	20	0
	వరకు	0	0
వేరుసెనగగింజలు		9	0
పసుపు		13	0
	వరకు	14	0
మిరపకాయలు	మొ	60	
	వరకు	0	0
చింతపండు	మొ	7	0
	వరకు		0
మెంతులునుంచివి 16 సేర్లకు		1	8
	వరకు	1	12
అల్లం 12 సేర్లకు		1	12
వేరుసెనగనూనె		2	0
	వరకు	2	1
నెయ్యి	మొ	49	0
తెల్లగడ్డలు	మొ	1	8
	వరకు	0	0
ఎఱ్ఱగడ్డలు పల్లా1కి	మొ	6	0
	వరకు		0
మద్రాసు చక్కెర	దొడ్డది	13	8
సెనగలు	మొ	11	0
సెనగపప్పు	మొ	13	14

ద,, వెంకయ్య,

సంస్థానములలో ప్రజల విపరీత కష్టములు

ప్రభువులయెడ ప్రజలఅసంతృప్తి

గతవారములో సంస్థానముల సంబంధము లగు వార్తలలో ప్రజల సంతృప్తి, మొఱలు విశేష ప్రాముఖ్యము వహించియున్నవి. మొత్తముమీద జూచినచో కొన్ని ఉత్తరహిందూస్థానమందలి సంస్థానములలో ప్రజలకష్టములు, బాధలు పరకాష్ఠనెక్కినవి. మనకేలరా ఈప్రభువు అని అనుకొనెంత స్థితికివచ్చినట్లు వార్తలు సూచించుచున్నవి. ఝాబువాసంస్థానములోనైనచో తమ్మప్రస్తుతప్రభువును తీసివేయవలసినదని ప్రజలు వైస్రాయిగారికి మొఱపెట్టుకొనినట్లు వార్తలు తెల్పుచున్నవి.

ఝాబువా సంస్థానము.

ఝాబువాప్రభువుగారి పరిపాలన దుష్టముగానున్నది. వారు ప్రజలనుండి ద్రవ్యమును ఎక్కువగా దోచుచున్నారు అక్రమముగా వారు జనులను అరెస్టుచేయించుచున్నారు, జనులసొత్తులను లాగుకొనుచున్నారు. ఇటువంటి దుష్పరిపాలనకై ఈ ప్రభువు యిప్పటికే మూడుపర్యాయములు శిక్షింపబడియున్నాడు. ఇట్టి దుష్పరిపాలనను తొలగించుటకు ఝాబువాప్రభువును తీసివేయుట ఒకటేమందు. కాబట్టి ఆప్రభువును తీసివేయవలసినదని సార్వభౌముని ప్రార్థించుచు ఝాబువావారలు ఒక తీర్మానము గావించినారు." ఇట్లు వైస్రాయిగారికిని, గవర్నరు జనరల్‌యొక్క ఏజంటుగారికిని, ఇందూరులో పొలిటికల్ ఏజంటు [అనగా హైద్రాబాదులో రెసిడెంటువలెనే ఉత్తర హిందూస్థానములోని సంస్థానములయొక్క పరస్పరసంబంధములను వైస్రాయితోటి సంబంధములను సరిగానుండునట్లు చూచు అధికారి] కును మధ్యహిందూదేశపు సంస్థాన ప్రజామహాసభా కార్యదర్శి తంతెను పంపినాడు.

ఝాబువా సంస్థానము సంపూర్ణముగా మాళ్వా ప్రాంతమందు కొండప్రదేశములో నున్నది. దీని వైశాల్యము ౧౩౩౬ చదరపుమైళ్లు. ఈసంస్థానములో రెండు ప్రధానభాగములుగలవు. ఒకటి మాహీనది నానుకొని మహిద్వా అనబడునున్నది. ఇంకొకటి గతియా అనబడును, కొండెలతోనిండిన భాగము. ఈభాగమే ఎక్కువ. మొక్కజొన్నలు, వరి, శనగలు, గోధుమలు, ప్రత్తి ఈ సంస్థానములో ముఖ్యమగు పంటలు. జనసంఖ్య. ౧౪౫౫౨౨. ఇందు నూటికి ౭౨ వంది మా..సాహాతులగు భిల్లులు. తక్కినవారు హిందువులు. జైనులు. ..విషయములలో ప్రభువుమాటయే అంత్యనిర్ణయము. ...విషయములలో పొలిటికల్ ఏజంటువరకు పోవచ్చును. సంస్థానాదాయము ...లక్షలు. ఇందువెక్కువభాగము ...ములు, అబ్కారీ కప్పములు... వీటివలన వచ్చును.ఝాబువాపట్టణము గోధ్రా—రత్లాం రైల్వేలైనుపై మేఘానాగర్‌...౧౧ మైళ్లదూరములోనున్నది. సంస్థానములో అం...ఒకపోష్టాఫీసునున్నది

సంస్థానమంతలో ... సంస్థానములో ... భాగము ప్రదేశము జాగీర్దారులవశమైనది ... ఈప్రదేశములలో ... కప్పము చెల్లింపబడుచున్నది.

తల గొఱిగించుకొననందుకు శిక్ష.

ధామి సంస్థానములో ఒక వర్తకకుటుంబము ౨౨ ఏండ్లక్రిందటనే శాఖలుగా చీలిపోయెను. ఒకశాఖ ఎప్పటివలెనే ధామిసంస్థానములోనే తండ్రుల తాతలనాటినుండి వచ్చుచుండిన వ్యాపారమును నిర్వహించుచుండెను. మరియొక శాఖలో యిద్దరుసోదరులుండిరి. బాఘల్ సంస్థానములో మంగూలో ౧౯ ఏండ్లక్రింద వ్యాపారము ప్రారంభించిరి సుమారు ౧౨ ఏండ్లకింద ట భాగల్‌సంస్థానప్రభువు మరణించియుండెను అసమయమున తలగొఱిగించుకొననందువలన ఆసోదరులకిరువురికిని ఈ సంవత్సరము మార్చినెలలో అసంస్థానాధికారులు రూ ౫౦౦ ల జరిమానా విధించిరి. ఆయిద్దరుసోదరులును సిమ్లాలో కొండప్రాంతపు సంస్థానముల సూపరింటెండెంటు కోర్టులో తమకష్టమును తెలుపుకొనియున్నారు. బాఘల్ సంస్థానప్రభువు మరణించుటకు ౧౦ రోజులకుముందే వారు ధామిసంస్థానమునకుపోయియుండిరనియు అందువలన బాఘల్ సంస్థానముయొక్క ఆచారప్రకారమువారు బాఘల్‌ప్రభువు మరణించిన సమయములో తలగొఱిగించుకొని యుండకుండుటతప్పైనను అందుకై విచారణను అక్టోబరులోనే చేయవలసియుండెననియు వారిద్దరు మొఱపెట్టుచున్నారు. బాఘల్,ధామిసంస్థానసంబంధములు చాలాక్లిష్టములుగా మారినందువలన ఆ మార్పును మనసులో నుంచుకొని ఆయిద్దరు సోదరులను బాఘల్‌సంస్థానమువారు అధికముగా బాధించుచున్నారనియు మొఱబెట్టుకొనిరి.

ఈ మొఱను దాఖలుచేసినవారు రూ. ౫౦౦ జరిమానాను చెల్లించవలెననియు, అంతేగాక మరల సంస్థానమువారు అనుమతించునంతవరకు అతడు సంస్థానమునుండి తనకురావలసిన బాకీలను వసూలుచేసుకొనరాదనియు పోయిన మేనెలలో ఆజ్ఞాపించేయబడియుండెను. ఈయుత్తరువుయొక్క ప్రతులను ...వలసినదని దరఖాస్తువారు ...అధికారులు ఈయలేదు. జూనురవ తేది దరఖాస్తుదారుని సోదరుడుమంగులోఅంగడిలోఅరెస్టుచేయబడెను. జరిమానావసూలుకై ఆ అంగడిలోనుండు వస్తువులన్నిటిని అమ్మివేయవలసనట్లు ఉత్తరువు చేయబడుటయేగాక జూను ౧౧వ తేది లోపనికి ఆ నెల...ఖైదున్నూ రూ ౫౦ల జుర్మానాయు విధింపబడెను

[బాఘల్ సంస్థానము సిమ్లాకొండలలో ౧౨౪ చదరపు మైళ్లగలయొక్క చిన్నసంస్థానము. దీనికి తోపుల గౌరవములేదు. దీని జనసంఖ్య ౨౫౪౨౪ ఆదాయము రూ. ౧౧౦౦౦౦. ౧౮౭౮లో కప్పము ..., ౧౮౬౭లో ...సంస్థానమునుండి తీసికొనబడినవి. అందువలన కప్పము కొంతతగ్గించబడినవి.]

గోలకొండకవులసంచిక

దీపావళీ పుష్పము

స. ఘ. వ. నిజాం ప్రభువరేణ్యుల పాలనలోని ఆంధ్రప్రాంతము* పూర్వకాలమునుండియు ఆంధ్రభాషామతల్లి విహారరంగస్థలమై యొప్పారుచున్నది. బమ్మెర పోతన, విద్యానాథుఁడు, పాల్కురికిసోమనాథ్యుఁడు, మల్లికార్జున పండితారాధ్యులు, రుద్రదేవచక్రవర్తి, మారన, గోన బుద్ధారెడ్డి, వేములవాడ భీమకవి, పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు, మల్లినాథసూరి మొదలగు పండితప్రకాండులు, కవిసింహులు ఈప్రాంతమునందు వాఙ్మయక్షేత్రమునందు కృషిసల్పి అజరామరకీర్తి ఫలమును గడించిన మహనీయులు. ఇప్పటికిని సంస్కృతాంధ్రములందు విశేష పాండితీప్రభావ సంపన్నులై, దివ్యప్రబంధ రచనాధురంధరులై వెలసిన మహనీయులు ఈప్రాంతమునందు తండోపతండములుగ కలరు. ఆధునికభావపరిణామము ననుసరించి, నూతనముగ వెలువడిన "భావకవిత్వ" సాంప్రదాయమును గ్రహించి ఆంధ్రభారతి నుపాసించుచున్న నవయువకకవులును అనేకులుగలరు. కాని, వీరంద రును పల్లెటూళ్లనివాసులు. పత్రికాప్రచారములేని మారుమూలలనున్న వీరుతమ అభిరుచుల ననుసరించియు, తమకానందము నభిలషించియు వాఙ్మయ కృషిసల్పుచుండుటయే గాని, ఆధునిక పద్ధతుల ననుసరించి ప్రచారముచేసికొనుటయు, చేయించుకొనుటయు నెఱుగరు. అందుచేత "నిజాంరాష్ట్రమునందు ఆంధ్రకవులే పూజ్యము" పండితులు లేరు. అని పలువురు భ్రమప్రమాదములకు లోనగుటలో నాశ్చర్యమేమి కలదు? +

గోలకొండపత్రిక ఆంధ్రుల విజ్ఞానమునకై కృషిసల్పుచుండుట మాపత్రికాపాఠకులకు విదితమైనవిషయము. మాదోపిసినంత విధోద్యమములకు దోహదమునర్పుటయే మాయాశయము. కావున నివురుగప్పిన నిప్పువలెనున్న ఇచ్చటి యాంధ్రకవుల ప్రజ్ఞాపాండితీ విభవములను ప్రచారముచేయుటయు, బయటివారి కీవిషయమునగల భ్రమను నివారించుటయు, పరమకర్తవ్యముగా భావించి "గోలకొండకవుల సంచిక" యను నామకరణముతో పుస్తకరూపమున ప్రత్యేకసంపుటము వెలువరచుటకు నిశ్చయించుకొన్నాము. ఇది గోలకొండపత్రిక "దీపావళి పుష్పము" గా ప్రకటితముగాఁగలదు. నిజాము రాష్ట్రములోని ఆంధ్రులగు సంస్కృతాంధ్రపండితుల కవితావిలాసములిందుఁ బ్రకటింపఁబడును.

ఈవిషయమునందీ క్రిందివిషయములను గమనించవలెను:—

౧. కవి నిస్సంశయముగా నిజాంరాష్ట్ర వాసియై యుండవలయును. తాను నిజాంరాష్ట్రవాసి (ముల్కి) యయినట్లు లిఖితపూర్వకముగాఁ దెలుపవలయును.

౨. కవి తనయుత్పత్తిస్థానము (గ్రామము, తాలూకా, జిల్లా, టప్పాఖాన మొదలగు వానిని) దెలుపవలయును.

౩. సంచికలో పద్యములుమాత్రమే ప్రకటింపఁబడును.

౪. ప్రతికవియు సంస్కృతమునందైనను, ఆంధ్రమునందైనను లేక రెంటియందైనను రచన గావింపవచ్చును.

౫. విషయము వర్ణనాంశమైనచో ౫పద్యములలోను, కథాంశమైనచో ౧౦౦ చరణములలో నుండవలయును.

౬. కవి తనవంశవృత్తాంతము, వయస్సు, ఉద్యోగాదికములు, ఉన్నచో బిరుదులు తెలుపవలయును.

౭. కవి తానురచించిన గ్రంథముల పట్టికనిచ్చుచు, వాని కథాంశములను సంగ్రహముగా వివరించవలయును. ముద్రితాముద్రితగ్రంథములను వేర్వేరు చూపవలయును. (ముద్రితగ్రంథముల ప్రతియొక్కొకటి మాకార్యాలయమునకుఁ బంపిన స్వీకృతి ప్రకటింపబడును.

౮. పద్యముల నిప్పటినుండియే పంపబడుచుండవలెను శ్రావణ మాసానంతరము వచ్చినపద్యములను బ్రకటింపఁజాలము.

౯. భావకవితగూడ గైకొనఁబడును.

౧౦. ఉన్నచో తమఫొటోగ్రాఫులను (తస్వీరులను) పంపవలయును.

౧౧. ౧౩౦౦ ఫసలీనుండి యుండు కవులను ఆధునికులనుగా నిర్ణయించినారము. కావున నెవ్వరేని ౧౩౦౦ ఫసలీతర్వాత గతించినయెడల నాకవి బంధుమిత్రులతడు రచించియుండిన పద్యములను పంపగలరు.

ఈవిషయమునుగూర్చి కవులందరకును ప్రత్యేకాహ్వానములు పంపుటకు మాఅపరిచితి కొంత ఆటంకముగా నుండగలదు. కావున పత్రికాపాఠకులు మాయీప్రయత్నమును తమమిత్రులగు కవులకు దెలిపి వారినిఁ బ్రోత్సహింపవలయునని వారిని గోరుచున్నాము. నిజాంరాష్ట్రాంధ్ర కవులీ తరుణమును గైకొని, ఉత్సాహముతో తోడ్పడి మాప్రయత్నమును ఫలప్రదము గావింపవలయునని ప్రార్థించుచున్నాము.

గోల్కొండ పత్రికా సంపాదకుడు.

---

* నిజాము రాష్ట్రములోని ఆంధ్రప్రాంతమునందు ఎనిమిదిజిల్లాలు కలవు. అత్రాఫుబల్దా, వరంగల్లు, కరీంనగరు, నిజామాబాదు, ఆదిలాబాదు, నల్లగొండ, మహబూబునగరు, మెదకుజిల్లాలు స్వచ్ఛమైన ఆంధ్రభూభాగమని తెలిసికొనకనేకులు మాసోదరులు ఇంకనుఁభ్రమపడుచున్నారు. + ఇచ్చటకవులు పూజ్యమనునభిప్రాయము నిటీవలనొకవిద్యార్థికుడు కనుపాహములో ప్రకటించెను. చూ. గోలకొండ భావసంవత్సరాదిసంచిక పుట ౨౫.

(౫ వ పేజీ తరువాయి)

మాలు అధికారుల విందు

—ంగటామవాడు బీసీగారికి మాలుగుజారి అధికారులు పిక్చిహోటలులో విందొసగిరి. ప్రభుత్వసభలోని కొందఱు మెంబరులు, ప్రభుత్వకార్యదర్శులు, నాజములు విందునకువచ్చిరి బీసీగారు త్వరలోనే హైదరాబాదువదలి క్రొత్త యుద్యోగముపైన జబల్పూరు వెళ్లనున్నారు.

బీసీగారికి మహారాజాగారి విందు

బీసీగారు ఉద్యోగమును వదలుకొనిపోవుచున్న సందర్భమున మన ప్రధానమంత్రిగారు ౧౮ అమర్దాదురాత్రి వారి విందొసగిరి: చాలమంది గొప్పఅధికారులు విందొసగిరి. చాలమంది గొప్పఅధికారులు విందులో పాల్గొనిరి.

మహారాజా బహద్దరుగారి గమనము.

శ్రీవారు ౧౮ అమర్దాదునాడు ఉదయము పాసునకు వెళ్లిరి. త్వరలోనే రాగలరని తెలియుచున్నది.

కుమారితె వివాహము

మహారాజా బహద్దరుగారి పుత్రికావివాహము ౧౬వ అర్దిబహిష్టునాడు జరుగును. వరుడు నవాబు మంజూరుజంగు బహద్దరుగారి కుమారుడగు శాబురుమిర్జాగారు.

ధనరాజగిరీగారికి మైసూరు ప్రభువుగారి సన్మానము

మననగరపు కోటీశ్వరులును, అనేకవిద్యాసంస్థలపోషకులును అగు శ్రీవారు మైసూరి మహారాజాగారి జన్మోత్సవసందర్భమున ఆహ్వానింపబడి ౩౧ జూనునాడు పగలు ౧౧ గంటలవేళ మైసూరుచేరిరి. మహారాజాగారి పర్సనల్ అసిస్టెంటుగారును ఇతరపెద్దలును స్టేషనువద్ద శ్రీవారిని ఎదుర్కొనిరి. వీరివెంట వీరిశిష్యులగు ప్రకాశ గిర్జీగారును ఉండిరి.

౩౨ జూనునాడు మహారాజాగారు ఉపన్యసించిన సందర్భమున శ్రీగోస్వామిగారాసభ నలంకరించియేయుండిరి. మైసూరు దీవానుగారగు సర్ మిర్జాయిస్మాయిలుగారు ౩౨ జూనునాడు ఉదయము ౯ గంటలకు గోస్వామిగారిని దర్శించిరి.

మీలాదు వైభవములు

మీలాదు పండుగనాడు మహమ్మదీయ నగరములోపలను, బయటను వర్తకులు తమ దుకాణములను అలంకరించి దీపములు వెలిగించిరి. రాత్రిచాలసేపటివరకు మీలాదుగీతములుపాడిరి. ఖురాను పారాయణముజరిగినది.

మక్కామసీదులో

మక్కామసీదులో అలంకరణము వెలుతురు జరిగెను. రాత్రి ౮ గంటలవరకు జనులతో మసీదుస్థలమంతయు నిండియుండెను. రాత్రి ౯ గంటలవరకు మ. ఘ. వ. ప్రభువుగారు రాకుమారులతోను రాకుమారికలతోను దయచేసిరి. ఉపన్యాసములు పైగంబరుగారి బాల్యముగురించియు, జీవితముగురించియు జరిగెను. ప్రభువుగారికొరకు ప్రార్థనాశీర్వాదము చేయబడెను. మక్కామసీదులో ఖురానును కంఠపాఠముచేసిన మహమ్మదీయులకు బహుమానములొసగబడెను స్మారక చిహ్న దర్శనానంతరము ప్రభువుగారు వెళ్లిరి.

బషీరుబిల్డింగులో

బషీరుబిల్డింగులో నవాబు ఫఖరుయార్ జంగు (ఫైనాన్సు సెక్రెటరీ) గారి అధ్యక్షతతో సభజరిగెను. మందిరముచక్కగా నలంకరింపబడెను. జనులు చాలమందివచ్చియుండిరి. పైగంబరుగారి జీవితవిషయములు ఉపన్యసింపబడినవి. మ. ఘ. వ. ప్రభువుగారు ౫ గంటల వేళ దయచేసి కొంచముసేపుండి వెళ్లిరి. అధ్యక్షుని ఉపసంహారోపన్యాసముతో సమాప్తమైనది.

రేడియోద్వారా విందు కార్యక్రమము జరిగెను రాత్రి ౮ గంటలకు రేడియోద్వారా ఖురానుపఠనము జరిగెను. డాక్టరునాజరుయార్ జంగుగారుఉపన్యసించిరి. ౧౦ గంటలకు ప్రభువుగారిచే నిర్ణయించబడిన జాతీయ గీతము పాడబడెను.

పొలిటికల్ సెక్రెటరీ [మోతమదు సియాసియతు] కార్యాలయములో

గత సంవత్సరము వలెనే ఈసంవత్సరము కూడా పైనచెప్పిబడిన సర్కారి కార్యాలయములో మీలాదుసభ జరుపబడును. సాయంత్రము ౭ గంటలనుండి షబ్బీరు అహమదుసా॥ దేవుబందువాసి ఉపన్యసించెదరు.

మీలాదున్నబీ జల్సాలు

సెంట్రలు జెయిలులో

ఇచ్చటకూడ మీలాదుసభ జరిగినది. ఖురాను పఠింపబడినది. ఫాతిహా చదువబడెను. తురకఖైదీలకు, కొందరు హిందూ జైలు అధికారులకును ప్రసాదము పంచిపెట్టబడెను. ప్రభువుగారి ఆయురారోగ్యైశ్వర్యములకై ప్రార్థన సలుపబడినది.

సికింద్రాబాదులో

౧౭ రబ్బీలవ్వలునాడు సికింద్రాబాదులో ఈసభజరిగినది. పలువురు మహమ్మదీయ మహాశయులు ఉపన్యసించిరి. ౧౬ రబ్బీలవ్వలునాడు మహమ్మదీయ విద్యార్థుల వక్తృత్వ పోటీపరీక్ష జరిగినది. హైదరాబాదులో దారుష్షఫా వీధియందును ఈసభ సమావేశమైనది.

యాదగిరిలో

ఇచ్చట ౧౧ రబ్బీలవ్వలునాడు ఈజల్సా జరిగినది, వీనిలో హైదరాబాదు నుండి వచ్చిన సయ్యారుసా॥ హైకోర్టువకీలు మౌ.బషారతుఅహమదుసా॥ ఉపన్యసించిరి.

హైద్రాబాదు టప్పాఖాన ఎదుట

ఇంగ్లీషు టప్పాఖానా యెదుటను ౧౬ తారీఖున సుల్తానుబజారు మసీదులోను ఈసభ జరిగినది.

బాలికల ఉన్నత పాఠశాల

సికింద్రాబాదులోని శ్రీకృష్ణా కంపెనీయను బట్టల వర్తకుల నెలకొక రూ.౨౫లును, శ్రీయుత గుజ్జారు గోపాలంగారి నెలకు రూ.౨౫లును, మొత్తము రూ.౫౦ లు (ఏబది రూపాయలు) శ్రీయుత గుజ్జారు గోపాలు గారి ద్వారా అందినవి. శ్రీయుత గుజ్జారు గోపాలుగారు ౨౫ అక్టోబరు ౧౯౪౩ న. నాడు పాఠశాలను బాలికల వసతిగృహమును దర్శించిరి. ఇంతకుపూర్వముండియే వారు ఈపాఠశాలయందు దక్షిణాన ముఖ్యమైన ప్రతినెలా చందా దయచేయుచున్నారు. వీరి స్త్రీ విద్యాభిమానము ప్రశంసనీయము. పైమొత్తమును కృతజ్ఞతతో పాఠశాల లెక్కలలో చేర్చుకొననైనది.

కార్యదర్శులు,

౨౬-౯-౪౩. బా. ఉ. పాఠశాల కమిటీ

నాణెపు చెలామణి శాఖ

౧౩౫౨ ఫ. నివేదికపై ప్రభుత్వ విమర్శ

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారియొక్క నోటు చెలామణిశాఖయొక్క ౧౩౫౧వ ఫసలీ సంవత్సరపు నివేదికను గూర్చి ప్రభుత్వాభిప్రాయము నుండి క్రింది విషయములు గ్రహింపబడినవి.

పరిపాలన;—ఈశాఖను నివేదన సంవత్సర మంతయు మీర్జా ... గారు కమిషనరుగా నిర్వహించుచుండిరి. వి. ... గారు కరెన్సీ ఆఫీసరుగాను: విజ్ఞప్తిషను, ... శాఖల నిర్వాహకుడుగాను, ఉండిరి, ఇనయతూరరహమాన్ గారు కేయిన్సు, యక్సంజిశాఖలను, ... గారు యిన్యూశాఖను నిర్వహించుచుండిరి.

మ. ఘ. వ. ప్రభుత్వము వారి కరెన్సీనోట్లు వ్యాప్తి క్రమక్రమముగా హెచ్చుచున్నది. ఈ క్రింది అంకెలవలన ౧౩౨౮వ మ. ఘ. వ. ప్రభుత్వపు కరెన్సీనోట్ల జారీ ప్రారంభమైనది మొదలుకొని నోట్లు నికరమైనవ్యాప్తియు, మొత్తము వ్యాప్తియు రూపాయలలో తెలియుగలను.

సంవత్సరము	మొత్తము వ్యాప్తి	నికరము వ్యాప్తి
1328	5994880	5250800
1329	10024569	7918788
1330	14896176	11469288
1331	15887594	13944357
1332	18239963	15987172
1333	25528925	23268341
1334	39069951	27996965
1335	40091890	30489525
1336	48130812	42176464
1337	72139613	64927133
1338	88195509	69254868
1339	93384645	88156940
1340	108748447	84293146
1341	109387696	89491230
1342	110584000	101842000

పైలెక్కలవలన ౧౩౪౨ ఫసలీలో నోటుల నికరవ్యాప్తియు మొత్తము వ్యాప్తియు క్రమముగా వేయింటికి ౧౧,౧౦ చొప్పున, ౧౨౯ వంతులు హెచ్చినది. మొత్తపువ్యాప్తిలో గత ౧౫ సంవత్సరములలో సంవత్సరము ౧కి సరాసరి లెక్కన రూ. ౬౩౬౭౦౦౦ ల వంతునను హెచ్చుదల కనబడినది. ౧౩౩౭ వ ఫసలినుండి హెచ్చుదల చాల అధికముగా కనబడినది.

బ్రిటిషు యిండియాలో వ్యాప్తిలోనుండు నోటుల మొత్తముతో దీనిపోలిక తృప్తికరముగానున్నది. అక్కడ ౧౯౩౩ అక్టోబరు ౧౫ వ తేదినాడు రూ ౧౨౭౬౫౫౯౦౦౦లు ఉండెను. ఈఅంకెలను హైద్రాబాదులోను బ్రిటిషుయిండియాలోను మొత్తము జనసంఖ్యతో పోల్చిచూచినచో క్రమముగా ఒక్కొక్కరికి సరాసరిని రూ ౬½ ల వంతునను, రూ.౫ల వంతునను అగుచున్నది. అధమపక్షము మరికొన్ని సంవత్సరములవరకైనను ఈ సరాసరి నిలువగలదని తలపడుచున్నాము. బ్రిటిషు యిండియాలోవలెనే హైద్రాబాదు నోటుచెలామణికిని వెండినాణ్యముల రిజర్వున్ను ఇండియాప్రభుత్వపు సెక్యూరిటీలును ఆధారముగా నున్నది. నివేదన సంవత్సరము యొక్క కడపటిరోజున వ్యాప్తిలోనుండిననోట్లమొత్తమున్ను రిజర్వున్ను క్రింద తెలుపబడుచున్నవి.

౧౩౫౨ వ ఫ. అబాన్ ౩౦ వ తేది

నాడు వ్యాప్తిలో నుండిన నోట్ల

మొత్తము............................ హాలీ ౧౧౦౫౮౪౦౦౦

రిజర్వు

మాలిక్‌వు శాఖలలోను, కర్ప్సె ...

ట్రెజరీలోను, స్టేటు బ్యాంకులలోను......హాలీ ౪౫౪౭౨౦ ౧౯౪౩

ఇండియా ప్రభుత్వపు కల్దారు సెక్యూరిటీలలో—

(నూటికి ౩½ వడ్డీగలంగు

ఖజానాపునిలువ ౧౦౧౯౫౬౭౦

నూటికి ౪ వడ్డీ... ౭౧౨౬౭౨౦౦

,, ౫ ,, ...౧౧౦౭౬౮౦౦౦

,, ౫½ ,, ... ౩౬౦౦౧౮౦-౩౫౦౪౫౬౩౩

మొత్తము నిలువ ౩౬౦౭౪౦౦౦

మొత్తము రిజర్వు హాలీ ౧౧౦౫౮౪౦౦౦

ఇండియాప్రభుత్వపు సెక్యూరిటీలలో ధనము నుంచుట చే హైద్రాబాదు కరెన్సీశాఖకు వచ్చు ఆదాయము ౧౩౫౨ ఫసలీలో రు ౧౫౦౬౭లు వ్యయము రూ౪౪౪౪౪లు.

ప్రాకుముండిక రెప్పినోట్లను యిచ్చుటను గమనించిచూచినచో అయిదు రూపాయల నోటు ప్రజలకు అన్నిటికంటె తక్కువ ఉపయోగకరముగాను పది రూపాయలనోటు అన్నిటికంటె ఎక్కువ ఉపయోగకరముగాను కన్పించుచున్నది. పదిరూపాయల నోట్లు వ్యాప్తిలో నున్న మొత్తము నోట్ల సంఖ్యలో నూటిలో ౭౭ పాళ్లుగా నున్నవి. దీనికర్వాత నూరు రూపాయల నోటులో నూటికి ౧౧ పాళ్లున్నవి. వ్యాప్తిలోనున్న అయిదురూపాయల నోట్ల మొత్తము సంఖ్య ౧౩౫౧ లో ౩½ లక్షలనుండి ౧౩౫౨ లో ౨లక్షల౧౪ వేలవరకు తగ్గెను. పదిరూపాయలనోట్లు౧౩౫౧ లో ౨౧½ లక్షల నుండి ౧౩౫౨లో ౨౨ లక్షల౧౧ వేలవరకు పెరిగెను, బ్యాంకులు, సర్కారి ఖజానాలమధ్య పెద్ద పెద్ద మొత్తములను మార్చుటకు వేయిరూపాయల నోట్లు ఉపయోగింపబడుచున్నవి. ఒకరూపాయ నోట్లనుచెలామణినుండి తీసివేయ దలచుటచే అవి ఖజానాకు వచ్చినచో వాటిని మరల పంపుటలేదు.

మ. ఘ. వ. ప్రభుత్వమువారు ఈశాఖను మీర్జాగారును వారినౌకర్లను సరిగా నడిపినందుకు తృప్తి జెందినారు.

సికింద్రాబాదు గుఱ్ఱపుపరుగులు

జింఖానా మీటింగు ౨౭ జూను గురువారమునాడు ౩౦ జూను శనివారమునాడు పేర్పడినవి.

చిరుతపులితో పోరిన యోధునికి ఆరోగ్యము

చిరుతపులితో నల్లగొండలో పోరాడి గాయపడిన మహ్మూదు తెహ్రేంటు గారు నగరములోని వైద్యాలయములో చికిత్స పొందుచుండిరి కదా. వారికి ఆరోగ్యము కలిగినది.

రాకపోకలు

ముస్లిం మిషనరీ

ముస్లిం మిషనరీ (మహమ్మదీయ మతప్రచారకుడగు) మౌ. అబ్దుల్ రహింసాహెబ్ గుల్బర్గా యాద్గిరులనుండియు, నవాబు బహద్దరుయార్జంగు బహద్దరు మదరాసునుండియు వచ్చిరి.

మనసర్కారి మతబోధకుడు

ఇతడు ట్రాను హిమాయతు ఇస్లాంసంఘము వారి కోరికపైన మద్రాసు పంపబడిరి. వారు తిరిగివచ్చినారు. మదరాసులో మన ప్రభువుగారి కొరకు ఆశీర్వాదముల, ప్రార్థనము సల్పిరట!

మహారాజాబహద్దరు రాక

శ్రీవారు పాదునగరమునుండి తిరిగి దయచేసిరి.

డాక్టరు రాజాగారు

౨౦ అమర్నాథునాడు వీరు కాశ్మీరమునుండి తిరిగి వచ్చిరి.

ఉద్యోగము పొడుగైనందున విందు

వైద్యశాఖాధ్యక్షులు (నాజింతిబాబతు)అగు వార్మ్లెను సాహెబుగారి ఉద్యోగకాలము పొడిగింపబడినందుకు సంతోషపూర్వకముగా అట్‌హోం విందు చేయబోవుచున్నారు

(పదవపేజి చూడుడు)

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ జ్యేష్ఠ బ॥ ౯

సోమవారము

మృత్యుతాండవము

మహాత్మునిపై బాంబు ప్రయోగించి చంపప్రయత్నించినది ప్రాతసంగతియైపోయినది. ఆనేతు శీతనగ పర్యంతము ఈ దుర్మార్గప్రయత్నమును నిరసింపనివారేలేరు. అనేకులిది సనాతనులపనియనియందురు. ఇంకను నిదమత్థమని చెప్పజాలము. హత్యా ప్రయత్నముచేసిన వారు మాత్రమింకను పట్టువడలేదు.

కొంతకాలమునుండి సనాతనుల చర్యలు చాలవిపరీతముగనుధర్మవిరుద్ధముగనునున్నవి. నిజముగా ఆలోచించిచూచిన మహాత్మునికన్న మించినసనాతనుడులేడు. సనాతనధర్మము అని ఆర్యధర్మమునకు మొట్టమొదలు ఆర్యసమాజము వారు నామకరణముచేసిరి. ఆపేరును హిందువులలో కొందఱు తమ ప్రత్యేకపురుషార్థాగా కొనినారు. అట్లు క్రొత్తగా పేరుపెట్టుకొనినవారు పూర్వాచారులనబడువారే సంస్కారములను ఘోరమని చెప్పజొచ్చిరి. సంఘదౌర్బల్యహేతువులును, హేయములును, దౌర్జన్యయుక్తములును నయిన విషయములలో మార్పుకోరరు. అంతయు ధర్మశాస్త్రప్రకారమే యుండవలెనందురు. ఏధర్మశాస్త్రమో నిష్కర్షగా చెప్పరు. సమయోచితముగా ధర్మశాస్త్రములలోని అనుకూల శ్లోకములు బయటకు లాగబడుచుండును. ఆశాస్త్రములలోను తమకు నచ్చనిశ్లోకముల నొప్పుకొనరు. తామేశ్లోకముల నప్పుడప్పు డాధారముగా గొందురో వానిప్రకారమైనను నాచరించుకొనరు. ఉదాహరణార్థము,

"నపఠేత్ యావనీం భాషాం
ప్రాణైః కంఠ గతైరపి"

అని యొక పెద్దమనిషి చెప్పెను. కాని అందఱును అవాణీదాసులే. మ్లేచ్ఛులను దాకిన శరీరభాగచ్ఛేదము కావించుకొనవలెనందురు. ఇప్పుడెవరుచేయుచున్నారు? రైళ్లలోఎన్ని "యనాచారములు" జరుగుచున్నవి? వానికి ప్రాయశ్చిత్తము పెట్టుకొనుచున్నారా? వేదాలు శాస్త్రాలు పఠించు కొందరియిండ్లలో వ్యభిచారము, భ్రూణహత్యలు మున్నగునవి నచ్చటచ్చట జరుగునవి మనము వినుచున్నాము కదా! అట్టివారికి సంఘము ఏశిక్ష విధించుచున్నది? బ్రాహ్మణశబ్ద నిర్వచనమునకు సరిపోవున్నట్లుగా నెవ్వరు జీవనముగడపుచున్నారు? అస్పృశ్యతాదోషనివారణావిషయమై గాంధిగారు ప్రచారముచేసిన నదితప్పా? ధర్మశాస్త్రములలో అస్పృశ్యతకలదట. గాంధీగారులేదనుచున్నారు. ఎవరిని నమ్మవలెను. సత్యాగ్రహ కవచధారుడగు మహాత్ముల మాటను అబద్ధమనుటయెట్లు? ఒకవేళ ధర్మశాస్త్రములలోనుండినదాని నీకాలమున పాటింపవలసిన నిర్బంధమేల?

హిందూమతసముద్ధరణమునకై కృషిచేయుచున్న మహాత్ముని కొందఱు సనాతనబ్రువులు అచ్చటచ్చట పిడికిళ్లను చూపుదురు నల్లజెండాలతో రంతులుపెట్టుట వినుచున్నాము. అస్పృశ్యదోషపరిహారార్థము నలుపువస్త్రము ఈసనాతనులకు ప్రియమైనదే. ఇంతటితో తృప్తిచెందక యిటీవల లాఠీలు రాళ్లు రప్పలను ఆయుధములుగా గొని కసరత్తు చేయబట్టినారు. అక్కడికిని తృప్తిచెందక ఘోరముగా ప్రవర్తింపజూచుచున్నారు. ఇదంతయు మృత్యుతాండవసూచనయే. సనాతనబ్రువుల కాలము అంతరించవచ్చినది. ఇకవారికాలముపట్టదు. పూర్వసాంప్రదాయములలో పచ్చివి, హానికారమైనవి, దౌర్జన్యయుక్తమైనవి, ప్రజాపీడాకరమైనవి—నశించినవి, నశించిపోవుచున్నవి.

G. P. Press.

రాజాబహదర్ వేంకటరామారెడ్డి, ఒ. బి. ఇ. గారు

నిన్నటే (౧౩౪౩ ఫసలీ [illegible] అమర్దాదు ౧౬ [illegible] ఫ.) తమ కొత్వాలుపనినుండి క్రొత్తగా నియోజింపబడిన నవాబ్ రహమత్ యార్ జంగు బహదురుగారికి వప్పగించిన రాజాబహదరు వెంకటరామారెడ్డి ఒ. బి. ఇ గారు, ౧౮౭౯ అక్టోబరు ౧౨౮౯ వ ఫ.లో వనపర్తి సంస్థానములో రాయనపేట గ్రామమందు జన్మించిరి. వారితల్లిదండ్రులు వారిబాల్యముననే మరణించిరి. వారు వనపర్తి రాజాగారి కుమారులతో కూడ విద్యనభ్యసించిరి. వారు విద్యార్థిగానున్నపుడే వివాహమయ్యెను. ౧౩౦౫ వ ఫసలీలో వీరు అమీను [illegible] శాఖలో ఉద్యోగమునచేరిరి. ౧౩౧౯ వ ఫసలీలో వారు [illegible] ములైరి. వారు ఈస్థానమున లింగసుగూరు, గుల్బర్గా [illegible] మాబాదు, ఔరంగాబాదు, వరంగల్లులలో పనిచేసిన [illegible] మొదటితరగతి మొహతెమీంగా [illegible] [illegible] ర్చబడిరి. వారికొత్వాలయ్యను మాత్రము [illegible] నుండెను. తర్వాత వారు వనపర్తి సంస్థానమునకు [illegible] అచటికి "ప్రత్యేక పరిపాలకుడు" (స్పెషల్ [illegible]) గా నియమింపబడిరి. ఇదివరకే వారితండ్రి కొంతవఱకు [illegible] ద్వారా వారు వనపర్తి రాజాతో సంబంధము గలిగి [illegible] యుండు. పరిపాలనాధికారిగా వీరి సంస్థానమున [illegible] కవిధముల బాగుచేసిరి. అప్పుడు హైదరాబాదు [illegible] కొత్వాలుగానుండిన నవాబ్ ఇమదజంగు బహదర [illegible] లలో పోలీసు అధికారిగా రాజాబహదరుగారు [illegible] విని [illegible] మొదటిసహాయక కొత్వాలుగా [illegible] ౧ గట్టిగాఫారసుచేసిరి [illegible] వారు [illegible] కొరవచవిరా [illegible] గారి ఆకాలమరణముచే కొత్వాలుపని [illegible] వరకు చేయుబడెను. ౧౩౩౮ ఫసలీలో ప్రభువుగారి ఫర్మానుచే రాజాబహదరుగారు ఆఅధికారమందే స్థిరపరుపబడిరి.

రాజాబహదరుగారు [illegible] జిల్లా పోలీసుగారి క్రింద [illegible] పనిచేసి గొప్పప్రశంసకు పాత్రులైరి. వారు కొత్వాలు పదవిలో ప్రవేశించినది మొదలు నిన్నటివరకును [illegible] నిర్వహించినవిధమును ప్రశంసింప [illegible]. హైదరాబాదులో ఖిలాఫతు [illegible] గొప్పు [illegible] లోను, ౧౩౩౩ వ ఫసలీలో గుల్బర్గా [illegible] శాంతి [illegible] నెలకొల్పినవిధము [illegible] [illegible] సేవయు ప్రభువు [illegible] వెంకటరామారెడ్డిగారికి రాజాబహదురు [illegible] చినది. [illegible] సంవత్సరమే బ్రిటిషు ప్రభుత్వము [illegible] Most Excellent Order of the British Empire' అను బిరుదముతో గౌరవించెను.

[illegible] నిర్వహించుచున్న వెంకటరామారెడ్డిగారు [illegible] పెకోద్యమములలో [illegible]. వీరు రెడ్డి [illegible] నగరమునందు రెడ్డివిద్యార్థి వసతిగృహము [illegible] నిర్మించిరి. ప్రతిసంవత్సరము [illegible] [illegible] [illegible] సభ్యులు [illegible] [illegible] సభ్యులు, ౧౩౩౮ ఫసలి జరిగిన సహకార మహాసభయొక్క [illegible] అధ్యక్షులు. హైదరాబాదు [illegible] యూనివర్సిటీ [illegible] [illegible]

రాజాబహదరుగారు [illegible] శాసనసభాసభ్యులు. శాసనసభ [illegible] శాసనములను విచా

[illegible] వారు [illegible] పనిచేయుచుండిరి

[illegible] ప్రభువుగారి [illegible] కమిటీలో సభ్యులు. అందువలన సర్ఫుఖాస్ అధికారుల పైనమ్ము [illegible] విచారించుటకు వీలుకలుగుచుండును. ఆకమిటీ [illegible] ప్రత్యేకమైన పనినిగాని వారు చేయవలసి యుండును.

వారు మునిసిపాలిటీ సభ్యులుగానుండి ౧౩౩౭ నుండి ౧౩౩౯ ఫసలీవరకు దానికి సాధ్యక్షులుగా నుండిరి. వారు [illegible] యిమ్ప్రూవ్మెంటుబోర్డు సభ్యత్వమున నియమింపబడినది మొదలు నగరాభివృద్ధికిగల వివాదరూపములగు ఆటంకములను తీసివేయుటలో చాలా తోడ్పడిరి.

రాజా శివరాజుబహాదర్ యస్టేటుయొక్క [illegible] కమిటీలో వీరుసభ్యులు. దీని అధ్యక్షులగు రాజా యింద్రకరణ్ బహదరుగారు విశేషముగా పట్టణములో నుండనందున కమిటీ అధ్యక్షునిపని సాధారణముగా వెంకట్రామారెడ్డిగారి చేతనే నిర్వహింపబడుచుండును.

కొత్వాలు వెంకటరామారెడ్డిగారు ప్రభువుగారి [illegible] అనేక విచారణ కమిషనులలో సభ్యులుగానుండిరి. వీరు పలుమారు వివిధ సర్కారీశాఖల పరీక్షలలో పరీక్షకులుగా గూడ నియమింపబడుచుండిరి.

యిష్తెహారు

సమస్త జనులకు తెలియపరచడమేమనగా సికింద్రాబాదు యిలాకా సెంది-షరాబు దుకాణములయొక్క [illegible] వ్యారాజునుగురించి తారీఖు ౮ [illegible] మహారేవరు సన్ ౧౩౪౩ ఫసిలి యేర్పడియుండెను. సదరువ్యారాజు ప్రస్తుతము నిలిపివేయబడినది. ముందు వ్యారాజు తారీఖు యేర్పరచి ప్రకటన చేయబడును.

మదదుగారు నాజం

ఆ [illegible]

కావలెను.

మాపాఠశాలయందు ప్రైమరిట్రైనింగు చదివికృతార్థులైన యిద్దరు తెలుగుపంతులమ్మలు మాకు చాల అవసరముగా కావలసియున్నారు. కావున వలయువారు యీ ప్రకటన చూచిన వెంటనే సాధ్యమైనంతత్వరలో యీక్రిందనుదహరింపబడిన చిరునామాద్వారా తమదరఖాస్తులను వారియొక్క అనుభవము తెలుపు సర్టిఫికెట్లుతో కూడా శహారేవర్ ౧౩౪౩ ఫసిలి మొదటితారీఖు లోపల పంపవలసినది.

పైవిలాసము:—

జి. మాధవయ్య, సెక్రెటరి,
ఆంధ్రబాలికాపాఠశాల
గోల్నాక్ [illegible]
[illegible]

ఇట్లు,

జి. మాధవయ్య
సెక్రెటరి.

గాంధిమహాత్ముని ప్రాణహానికై మరియొకయత్నము

రైలుబండిని లైనుతప్పించుటకు యత్నము

పూనాలో గాంధిమహాత్ముని ప్రాణమును అంతమొందించవలెనను యుద్దేశ్యముతో బాంబువేయబడిన [illegible] లోనే ఆదేయుద్దేశ్యముతో చేయబడిన మరియొక ప్రయత్నమునుగూర్చిన వార్త తెలియుచున్నది. మహాత్ముడు పూనావదలి బొంబాయి పోవుచుండు సమయంలో [illegible] మహాత్ముడుండు రైలుబండిని పట్టాలనుండి తొలగించుటకు యత్నము చేయబడినట్లు తెలియుచున్నది. పట్టాలపై [illegible] రెండు ఇనుపకుర్చీలు, ఉంచబడెనట. అదృష్టవశమున ఒక కాపలివానికి [illegible] గుర్తించి [illegible] ను గాంధిగారి బండిరాకముందే తీసివేసెనట. రైల్వేపోలీసు ఈవివరములను శోధించుచున్నారని తెలియుచున్నది. అధికారులు దీనిని [illegible] ఎంచుటలేదు. [illegible] రైలుయొక్క వెలుతురు ౨౦౦ గజములవరకు కనబడును కాబట్టి అట్టిఆటంకములను డ్రైవరు ముందుగానే కనుగొనుట సులభమట. ఈవిధముగా రైలుమార్గముపై ఆటంకములనుంచుటకూడ కొంతవరకు సాధారణముగా జరుగునదేయట. మహాత్మునకు జయము.

బొంబాయిసమ్మె ఉపసంహారము

[illegible] నెలలకాలము ఎన్నియో కష్టముల కోర్చినవారలు సాగించిన బొంబాయిసమ్మె ఉపసంహరింపబడినది. [illegible] బొంబాయి గిర్నికామగార [illegible] సమ్మెచాలించవలసినట్లు తీర్మానించినది. [illegible] జాయింటుసమ్మె కమిటీ [illegible] చేసెది. ఈరెండు సంఘములును సమ్మె ఓడిపోయినదనియు, మిల్లుల యజమానులును ప్రభుత్వమువారును గెలిచినారనియు ఒప్పుకొనుచున్నవి. ఈసమ్మె ఓటమికి కారణములను యిపుడు విమర్శించుట సులభము.

ఈ కారణములు చాలాకాలము నుండి [illegible] జాయింటు సమ్మె కమిటీవారి తీర్మానములలో [illegible]. సమ్మెకట్టియుండు పనివారల భుక్తికి ఏవిధమైన మార్గము [illegible]. [illegible] బొంబాయి సమ్మెవారలను [illegible] పనివారు [illegible] పనులలో చేరవలసి వచ్చెను. దీనికితోడు సమ్మెను [illegible] యజమానులకు [illegible] చూపకుండ [illegible] బొంబాయి ప్రభుత్వమువారు [illegible] మిలిటరీచేత సమ్మెదారులకు అధికమైన [illegible] గుండిరి. అదియు [illegible] సమ్మెదారుల విశేషముగా పనులలో చేరుచున్న కాలములోనే సమ్మెలో [illegible]. [illegible] చేసుకొనుటకు [illegible] చేయుకొనవలెనా [illegible] సమ్మె [illegible] బొంబాయి ప్రభుత్వముయొక్క కార్మికశాఖ [illegible] ప్రకటింపబడిన నివేదిక బొంబాయిలో [illegible] న్యాయమేయని [illegible]. [illegible] సమ్మె చేయుటకు కొంతకారణము. [illegible] సమ్మెకమిటీ [illegible] గిర్నికామగార్ [illegible] సమ్మెను చీల్చినది [illegible] జాయింటు కమిటీ [illegible] సమ్మెను [illegible] తమ [illegible] ఒకటైనారని చూపించుకొనినారు.

(ఆయిదవపేజీ తరువాయి)

యువరాజుగారి వివాహ జ్ఞాపకార్థము

నగరములో కల్యాణగృహ నిర్మాణము

మనయువరాజుగారును, వారిసోదరులును యూరపుఖండమున పెండ్లిచేసికొని హైదరాబాదు వచ్చినసందర్భమున వారివివాహ జ్ఞాపకార్థము హైదరాబాదునందు పెండ్లిండ్లకు ఉపయోగించుటకై చందా ధనముతో "కల్యాణగృహము" ఒకటి కట్టించవలయునని తీర్మానింపబడెను. అట్టిగృహమునకై మొగల్పూరా వీధిలో స్థలము సంపాదింపబడినది. కోత్వాలి కార్యాలయముతోను పొలిటికలు కార్యాలయములోను కారవాయి జరుగుచున్నది. ఇది నిర్మింపబడిన తరువాత మిగిలిన చందాధనముతో ఇతర స్థలములందుగూడ ఇట్టి కల్యాణగృహముల కట్టించెదరట.

హైద్రాబాదు బజారు ధరలు.

[కొడారపులక్ష్మీనరసయ్య ఉస్మాన్గంజ]

2$_8$—6—1934

	పల్లా 1 కి	రు	అ
గోధుమలు:—జెలాల్య	మొ	14	0
	వరకు	14	8
బియ్యము:—దొడ్డువి	మొ	10	8
	వరకు	11	0
,, నాసకరాంలు కొత్తవి	మొ	12	12
	వరకు	13	0
డిటో పాతవి		14	8
	వరకు	15	0
,, శ్రీచిసాంబారులు కొత్తవి		12	8
	వరకు	13	0
డిటో పాతవి		15	0
,, రామసాగరాలు కొత్తవి	మొ	11	13
డిటో	వరకు	12	4
కందులు	పెద్దవి	10	8
	చిన్నవి	9	10
	వరకు	9	12
కందిపప్పు	పెద్ద మొ	14	8
	వరకు	14	12
	చిన్నవి మొ	13	12
	వరకు	14	0
పచ్చపెసలు		9	0
	మొ	9	4
పెసలపప్పు		14	4
	వరకు	15	0
నల్లపెసలు		6	0
	వరకు	6	5
మినుములు		7	12
మినపపప్పు		14	0
	వరకు	14	8
ఉలవలు		5	0
	వరకు	5	4
జొన్నలు		9	0
	వరకు	9	4
శిరిసెనగలు		12	0
పుప్పు		12	0
తవుడు		3	0
పత్తిగింజలు		6	4
	వరకు.	6	8

		రు	అ
అలచందలు		9	0
అనుములు		8	8
బటానాలు		7	15
బెల్లము	మొ	18	0
	వరకు	19	0
ఎఱ్ఱచక్కెర	మొ	20	0
	వరకు	21	0
వేరుసెనగగింజలు		9	0
పసుపు		12	0
	వరకు	14	0
మిరపకాయలు	మొ	68	0
చింతపండు	మొ	7	4
మెంతులునుంచివి 16 సేర్లకు		1	10
అల్లం 12 సేర్లకు		1	12
వేరుసెనగనూనె		2	0
	వరకు	2	1
నెయ్యి	మొ	48	0
	వరకు	50	0
తెల్లగడ్డలు	మొ	1	8

			రు	అ
		వరకు	1	10
ఎఱ్ఱగడ్డలు	పల్లా1కి	మొ	5	0
		వరకు	5	4
మద్రాసు చక్కెర	దొడ్డుది		13	8
సెనగలు		మొ	10	13
సెనగపప్పు		మొ	14	0

కడపటివార్తలు

సంస్థాన వార్తలు

బలాత్కారముచే పనిచేయించు కొను ప్రభువు

—

ఆ ఖాశివాద్ సంస్థానముయొక్క ప్రభువగు నవాబు విశేషముగా నాటకములను చూచుటయందును ఆడుటయందును ఆసక్తి గలవాడు, ఆలసక్తి ఆయనయందు దుర్వ్యసనము గానుండెను. అందువల్ల ఆయన విశేషముగా నాటకశాలలకు [illegible] ముండెను. అందుకై ప్రజలనుండి ద్రవ్యము అధికము [illegible] దోచుకొనబడుచుండెను. పనిచేయుటకై జనులను బలాత్కారము చేయుచుండిరి. పనిచేసినవారికి కూలి యిచ్చుటలే [illegible] ఈప్రకారముగా జనుల కష్టములు దుర్భరములు కాగానే [illegible] సంస్థానమువదలి పోసాగిరి. పలువూరుల వారు పొలిటికల్ ఏజంటున్ను బొంబాయి ప్రభుత్వమువారిని సమీపించి తమకష్టములను తీర్చుటకై వేడియుండిరి. ప్రజలు సంస్థానము వదలిపోవుటకు ప్రారంభింపగానే బొంబాయి ప్రభుత్వమువారును, పొలిటికల్ ఏజంటును ప్రజలు అదివరకు చేసి [illegible] మొరలను ఆలకించ [illegible] తీర్చుటకు మార్గమేమికలదు [illegible] నవాబుగారు సంస్థానమును వదలి [illegible] పోవుచున్నారు [illegible] సంస్థానపాలన బొంబాయి ప్రభుత్వమున్ను, పొలిటికల్ ఏజంటును [illegible]

[illegible]

సంస్థానముల [illegible] బొంబాయిలో [illegible]

[illegible]

ఝూనాగఢ దివాను రాజీనామా నిచ్చుట

—

[illegible]

పాటియాలాను గూర్చిన వ్యాసమునకై బ్రిటిషు యిండియాలో సోదా

—

అమృతసరుజిల్లా బ్రిటిషుయిండియాలో చేరినది. అమృతసరు పట్టణములో [illegible] అను ఉర్దూ వారపత్రిక [illegible] ప్రకటింపబడుచున్నదని [illegible] పాటియాలా మహారాజును గూర్చి ఒకవ్యాసము [illegible] పోలీసులు అమృతసరుజిల్లా మేజిస్ట్రేటుయొక్క అధికారముతో [illegible] సోదాచేసిరి [illegible] ఈ చర్య సంస్థానపతి [illegible]

పాటియాలా అధికారుల తమాషా

—

పాటియాలా [illegible]

సర్కారిరకము చెల్లించలేనందుకు దెబ్బలు

—

[illegible]

(౧) [illegible]

[illegible]

ధ్రంగధ్రప్రజల సంతోషము

—

ధ్రంగధ్ర సంస్థానముయొక్క [illegible]

[illegible]

త్వపు హక్కులకు అభయము నియమింపవలెననియు అదీర్ఘమైన టెలిగ్రాము కోరుచున్నది

(౧) సంస్థాన పాలనకు అవసరములగు శాసనములను చేయుటకును పరిపాలన న్యాయముగాను ప్రజాహితము కొరకును జరుగుచుండునట్లు గమనించుటకును ప్రజాప్రతినిధులతో ఏర్పడిన శాసనసభ నొకదానిని స్థాపించవలెననియు (౨) సంస్థానముయొక్క ఖర్చును చాలావరకు తగ్గించవలెననియు, (౩) ప్రభువుగారికి సొంతఖర్చును ఒకనిర్ణీత హద్దులో నుంచుకొనవలెననియు, ౪) మణిసింహాజీగారును వారిపక్షీయులును దివాను స్థానమునుండియు, తదితరములగు ఉద్యోగపదవులనుండియు చాలించుకొనుచున్నారు కాబట్టి ఆస్థానములలో ప్రజలఅభిమానమును చూరగొనగలవారిని నియోజించవలెననియు ధ్రంగధ్ర ప్రబలక్షేమార్థము అధమపక్షము ఈసంస్కరణము లైనను అవసరమనియు ప్రజామండలి వారు తెలిగ్రాములో సూచించుచున్నారు

సికారు డిక్టేటరు యొక్క దొంగత్రోవలు

కెప్టన్ వెబ్ గారు సికారుపరిపాలనను తెరచాటుననుండి గర్హించు అధికారులనందరిని చూచినట్లైతే వారియోగ్యతలన్నియు తెల్లమైపోవునని ఆశ్చర్యపడిరి ఆసాయంకాలమే యిద్దరు జాటుల యొక్క బాధలను వారాదరించిరి మొదటసంస్థాన పరిపాలనయంతయు సక్రమముగా జరుగునట్లు ఒకపద్ధతిని స్థాపించవలసియున్నదనియు, ఈముఖ్యకర్తవ్యము పూర్తియైనతర్వాత రెండుమూడు నెలలకుగాని రాయబారులు చెప్పిన కోరికలనుతీర్పు విషయమును ఆలోచించజాలననియు వెబ్ గారు చెప్పగా జాటులు తృప్తితో వెళ్లిపోయిరి సికారుడిక్టేటరుగానున్న లాలా బాలాబక్ష్ వ్యావహారములలోనిది కంటకతుల్యమాయెను తనమనుష్యు లయ్యెనుబట్టి మరల ఆజాటులను పిలిపించి అడిగిచూడవలసినదని డిక్టేటరుతో తాను వెబ్ గారుమఱునాడటులే పిలిపించిరి అప్పుడు మేజర్ మాలిక్ మహమ్మదుహుసేనుఖానుజాటులను బెదరించి వెబ్ గారియెదుట సత్యము కనపడనీయకుండ చేయుటకు యత్నించెను! కాని జాటులు ధైర్యముతో సికారు అధికారుల క్రౌర్యములన్నింటిని స్పష్టములగునట్లుబైటపెట్టిరి

వెబ్ గారు వ్యవసాయకుల మొఱలనుగూర్చి విచారణచేయుట కంగీకరించిరి మరల లాలాబాలాబక్ష్ తన పలుకుబడి దెబ్బతో తనమనుష్యులచే విచారణచేయువారింగా ఏర్పరచునట్లుచేసెను నలుగురు అధికారులును, యిద్దరు సికారు ప్రభుత్వనియోజితులగు జాటుపంచాయతులచే ఎన్నుకొనబడిన ప్రతినిధులును విచారణకమిటీగా ఏర్పరుపబడిరి యాగ్గురు అధికారులును, యిద్దరుజాటులును లాలాబాలాబక్ష్ గారి మనుష్యులే యైనవన్నను వెబ్ గారు దానికి అధ్యక్షులుగా తమగురుని మాత్రము సంతోషించవలసియున్నది, ఆయినను యిది లాలాబాలాబక్ష్ గారికి ఒకంతయు అనుకూలముగనున్నది డిక్టేటరుయొక్క మనుష్యులువిచారణకమిటీలో చేరి నిజము సెంతకాలమునకును బైటపడని ఒకఎక్కువ కాలము 'విచారణతోనే' గడచిపోవునట్లు చేయజూచుచున్నారు ఇట్లుచేయుటచే వెబ్ గారు ఎందుకు నియమింపబడిరో ఆపని ఈనెలలవరకును కాకపోగా లాలాగారు వెబువల్లనియుపయోగము జయపూరు ప్రభుత్వమునకు తెలియచేయువలయునని సన్నాగమ్ము పన్నినటులున్నది విచారణకమిటీలోనుండు హోంమెంబరున్ను సికారుపోలీసు ప్రిఫెక్టున్ను గొప్ప కిష్టా ములగు నేరములను చేసియున్నవారు కాబట్టి వారొకరిని విచారణ చేయుటకు తగను. డిక్టేటరు లాలాగారు వెబ్ గారి అధికారములను కొన్నింటిని విచారణకమిటీలో గుండు హోంమెంబరున్ను సికారుపోలీసు ప్రిఫెక్టున్ను గొప్ప కిష్టా ములగు నేరములను చేసియున్నవారు. కాబట్టి వారొకరిని విచారణచేయుట తగదు డిక్టేటరు లాలాగారు వెబుగారి అధికారములను కొన్నింటిని క్రొత్తరెవిన్యూ కమిషనరుకు యిచ్చి వెబుగారి అధికారము సన్నగిల్లచేయ దలచుచున్నారు. కెప్టన్ వెబుగారు తన కష్టములను చూచుకొని మాసవరోక సిమ్లాలోనున్న జయపూరుప్రభుత్వ మంత్రివర్గముయొక్క ఉపాధ్యక్షునివద్దకు పరుగెత్తిరట.

కపుర్తలకు బ్రిటిషు యిండియా అధికారులు

విషమపరిస్థితులు శాంతించుట

పోయిన జనవరి నెలలో చౌదరిఅబ్దుల్ అజీజు కపుర్తల మహారాజాగారికి తాను సంస్థానములో ఆ ప్రభువుగారికి విరుద్ధముగు ఆందోళనను చేయనని ప్రమాణము చేసియుండెను. హోశియార్పూరు, జలంధరుజిల్లా గ్రామములలో రాజద్రోహమును పురిగొల్పు ఉపన్యాసములనుయిచ్చి మరల ఆయాయుద్దు శాసనోల్లంఘనము చేయుటకేగాక మహారాజాగారికిచ్చిన ప్రమాణమును అతిక్రమించినవాడేగుటచే ప్రియునకు ౫ ఏండ్లు కఠినకారాగారము విధింపబడెను.

కపుర్తలలో జాను ౨౮ తేదినుండి పరిస్థితులు విషమించెను బ్రిటిషుయిండియాలో చేరినజలంధరునుండి ముసల్మానులు వేయిమంది ఒకజట్టుగా కత్తులతోను, జెండాలతోను, కఱ్ఱలతోను కపుర్తలకుపోయిరి అక్కడనగరమంతయు ఊరేగిరి ౨౫ మంది అహ్రార్ వాలంటీరులు అరెస్టు చేయబడిరి వారందరును జలంధరుకు పంపివేయబడిరి అక్కడ వారిపై సంస్థానపతి రక్షణశాసనము ననుసరించి చర్యగైకొనబడును, పంజాబునుండి పోలీసులుమిలిటరీవారు కపుర్తలలో తిరుగుచు బ్రిటిషుయిండియావారెవరుగాని గలభా చేయుటలేదుగదాయని గమనించుచున్నారు సిమ్లాయొక్క మొదటిరెరగతి మేజస్ట్రేటున్ను, పోలీసు సూపరింటెండెంటున్ను కపుర్తలలో గలభానణచుటలో సంస్థానాధికారులకు తోడ్పడుటకు పోవుటకై ఆజ్ఞాపింపబడినారు

జలంధరునుండి ముసల్మానుల జట్టులు విశేషముగా వచ్చుటచే కపుర్తలలో పరిస్థితులు విషమించినట్లు వార్తరాగానే సిమ్లాలోయుండిన కపుర్తలప్రధానమంత్రి, అబ్దుల్ హమీదు వెంటనే బయలుదేరి జాను ౨౮ వ తేది ఉదయము సిమ్లానువచ్చిచేరిరి వచ్చినాడో లేదో వెంటనే జలంధరుకుపోయెను సంస్థానములో శాంతిస్థాపనకై మార్గములను అక్కడి డిప్యూటీ కమిషనరుతోను, పోలీసు సూపరింటెండెంటుతోను ఆలోచించెను జాను ౨౭ వ తేది ఉదయం ఫగ్వారానుండి ౨౦ మంది ముసల్మానులు కపుర్తలకువచ్చి అరెస్టు చేయబడిరి, వారిక ఒక్కొక్కరికి మూడేసినెలల శిక్షయు రూ ౨౫ జరిమానాయు విధింపబడెను

కపుర్తల మేజస్ట్రేటగు అబ్దుల్ రషీదును, చౌదరి అబ్దుల్ అజీజుయొక్క బంధువులును ప్రస్తుతగలభాకు ప్రేరేపకులను అనుమానముచే సంస్థానమువారు వారినిఉద్యోగమునుండి తాత్కాలికముగా తీసివేసిరి వారు విచారణచేయబడుదురు

౨౯ వ తేది బేగోవాలులో ౫౦౦ మంది ముసల్మానులు కూడియున్నారని తెలియగా పోలీసులును సైనికులును వారిని కపుర్తలలోనికి పోనీయకుండ అరుటకై వెంటనే అచటికిపోయిరి. ఫగ్వారాలో మసీదువద్ద గలభాజరుగునట్లున్నదని తెలియగా క్రొత్త పోలీసు యిన్స్పెక్టరు జనరలుట్యేక్ బ్రూ వెంటనే అచటికిపోయెను. ముసల్మాను శాసనోల్లంఘన కర్తలపైవిధింపబడిన జుర్మానాలను వసూలుచేసుకొనుటకు, వారిఆస్తిదండ్రుల లేక బంధువుల ఆస్తియు, సొత్తు జప్తు చేయబడుచున్నది

౩౧ వ తేది పోలీసులును, సైనికులును వీధులలో తిరుగుచుండుటచే కపుర్తలలో శాంతము గానున్నది

వింతలు, విశేషములు

బ్రతికియున్నవానికి సమాధి

కెర లరునాన్యాళ్లోకి రడియోగిలో ఒక క్రైస్తవ దేవాలయము (చర్చిఅందురు) గలదు అదికట్టించి ఒకసంవత్సరమైనది, అందులో ఇకసమాధియులేను ముగ్గురు క్రైస్తవయువకులు అందులో ఒకసమాధియైనను, ఉండవలెనను కోరికతో ఒక గ్రామవాలుని పట్టుకొని అతనిని ఒకచాపలోవేసిచుట్టి కట్టుకతగిలించుకొని శవమువలెనే ఆచర్చిలోకి తీసికొనిపోయిరి. ఆ చర్చిలో ఆ ప్రదేశమునకు పలువురువచ్చుచుపోవుచు ఉండుట వలన ఆయువకులచ్చట సమాధిత్రవ్వుటకు భయపడి మరియొక చోటికిపోయి త్రవ్వుచుండిరి అక్కడ సమీపములోనున్న యింటియొక్క యజమాని, ఏమిరా, ఆ చేయునిది,"అని కేకవేయగానే ఆయువకులు భయపడి ఎక్కడివస్తువుల నక్కడ వదలి పారిపోయిరి ఇంటియజమాని నెమ్మదిగా అచ్చోటికి వచ్చిచూడగా చాపలో ఏదో కదలుచున్నట్లుండెను చాపను విప్పదీసిచూడగా స్పృహ తప్పియున్న స్థితిలో బాలుడు కనబడెను వెంటనే ఆయజమాని రోదన చేయసాగెను ఇంతలో పలువురుకూడి బాలునికి అవసరమగు చికిత్సను చేయించిరి. బాలుడు బ్రతికెను చిత్రమేమనగా, మనవాడే ఆముగ్గురు యువకులలో ఒకడు పాముకాటుచే మరణించెను అతడే పైజెప్పిన చర్చిలో పూడ్పబడుటకు మొదటివాడు. కోరిక యొకయిట్లు తీరినది

వాసనచూచి చిట్టిపామునుజాడను కనిపెట్టినమనిషి

ఈమధ్య నొకనాడు వై. ఎం. సి. యే ఫిజికలు ఎడ్యుకేషను స్కూలుడైరెక్టరు హెచ్. సి. బకుగారిభార్య అద్యారుదిదిగట్టున నిలచియుండగా ౫౦ గజముల దూరమునన్నున్న ఒకస్త్రీ పాముఆగనెను బకుగారిలో క్రాగట్టుకొని చూచెగా పాము కనబడలేదు ఆది గడ్డిపొదలో దూర్చిన్నదని ఆస్త్రీ చెప్పెను. ఆపొద ౧౫ గజములదూరమున నుండెను

అతడలో కొంతదూరములావపడుబవట్టకున్నరి బకుపత్తి కారిస్తాసేనమాచారమును చెప్పెను వారు ... ముపలిమాడు అప్పుడు వచ్చి వారి యిట్టి పోలెచట్లు మన్నదో చెప్పెద ... అతడు నడుమునకొక చిన్నగుడ్డముక్కమాత్రము చుట్టుకొనియుండెను వానికితే మీదనుగడ్డమువిూదను వెంట్రుకలుపెరిగియుండెను. అతడు మొదట తూర్పుదిశగానిల్చి చేతులను ప్రక్కకు చేర్చి బిరబిగుసుకొని నిలువబడి వాసనచూచెను పామునకెదనెను తరువాత ఉత్తరము వైపుతిరిగెను పిమ్మట దక్షిణమునకుతిరిగెను అప్పుడు తనముఖములో మార్పుకలిగినది. ౧౫ అడుగుల దూరమునన్న ఒకగడ్డిపొదను చూపి దానిలో పామున్నదని అతడు క్రేలుపెట్టి చూచిచూపుము నిర్ధారణగా తెలిపెను ఒకపొడుగాటి వెదురుగడ దనప్రక్కనున్న వానివద్దనుండగా దానిని తీసుకొని అసలివాడు పైకెత్తి గట్టిగా నేలకువేసి కొట్టెను

మిక్కిలి అపాయకరమైన త్రాచుపాము ౧౦ అంగుళములుపైకెగిరి క్రిందపడి కొంతసేపు కొట్టుకొని చచ్చిపోయినది అది అరడుగుల పొడుగున్నదిఅని బకుపతి తెలిపెను

ఆంధ్రపత్రిక

పూర్వకాలము వంటపద్ధతి

సంస్కృతభాషలో పాకశాస్త్రము

హంగరీదేశమున వంటవారిసంఘమున కధ్యక్షుడగు గండేలుగారు పూర్వకాలపు వంటపద్ధతినిగూర్చి యిప్పుడొక గ్రంథమున్ను వ్రాసెను ఇతడు బ్రిస్టలు, వెంట్వొగెల్డెబ భోజనశాలల కంపెనీకి డైరెక్టరు.

అతిప్రాచీనమగు పాకశాస్త్రము సంస్కృతభాషలో వ్రాయబడినది దొరికినది. దానిలో శాకాహారములను గురించిమాత్రమే వ్రాయబడెను దానికి కొంతవరకుమాత్రమే తర్జుమాచేసిరి. ఆగస్టసు చక్రవర్తి కాలమున ఒకపక్వాన్నము నకును ౨౪౦ సారులు ఒక పాకశాలలో తయారుచేయించినట్లు రవీదులున్నవి ౧౫ వ శతాబ్దమున హంగరీదేశమున మాతియాసురాజాకు పెండ్లియైనప్పుడు ఒకభోజన ౨౪ సారులు అతిథులకు విందుచేయబడెను. ఒక్కొకసారియును చాలపదార్థములు తయారు చేయబడెను. కుంకుమపువ్వును విస్తారముగా వంటలలో వాడుచుండిరి పెలకుదీని నిమిత్తమారాజు ౬౦ పౌనులను వ్యయపరుచుచుండెను. హంగరీదేశమున పాకశాస్త్రముమొదలు ౧౬ వ శతాబ్దమున వెలువడెను. వేడెన్ బ్రాండు ద్యూకుడిక మిఠాయి దుకాణములో ఒక కప్పు టీనిమిత్తము వెయ్యిబంగారు నాణెముల నిచ్చెనని గుండేలుగారు వ్రాసిరి.

ఆంధ్రపత్రిక

సీరూరురాయి

అప్ఘనిస్థాన రాజ్యములో బదకోను సమీపమున ఒకవింతరాయి దొరకినది. ఆరాతిమధ్యలో ఒకచిన్న గోట్టమున్నది ఆగోట్టములోనుండా ఎల్లప్పుడును నీరుకారుచు, ఈబునము పాంగిపొరలి క్రిందపట్టిలో యింకిపోవుచుండునట

వారముయేజాలలో ఒకరికే నల్గురు బిడ్డలు

పెషావరులో షీర్ అహమదుఖానుకు ఒక వారములో జాలలో నలుగురు బిడ్డలుపుట్టినారు. బంర్రెండుగంటలకు ఓకరివెంతున ముగ్గురు మగపిల్లలును, ఒక ఆడపిల్లయు పుట్టెను. తల్లియు శిశువులునుకూడ సుఖముగా నున్నారు.

కవలబిడ్డలను చంపుజాతి

దక్షిణాఫ్రికాలో ట్రాన్సువాలులో నాగరకత వ్యాపించినను బవెండా జాతివారిలో కవలబిడ్డలు పుట్టుటచెడునను దురభిప్రాయముపోకను తొలగలేదు ట్రాన్సువాలులో నొకస్త్రీకి కవలపిల్లలుపుట్టిరి వారిద్దరును మగపిల్లలే ఆమెపట్టి కుండలో నీళ్లను మరిగించి ఆవేడినీళ్లను ఆపిసపిల్లల గొంతుకలో పోసి చంపివేసెను ఆమెకు ఉరిశిక్ష వేయబడెను

ఒకగృహమున నొకస్త్రీకి కవలపిల్లలు పుట్టినప్పుడు మొనగన్నతల్లి ఆబిడ్డలను చంపివేయ వలెననుపద్ధతి పెక్కు శతాబ్దములనుండియును కలదు అప్పుడు బాలింతరాలు అడ్డుచెప్పినచో ఆమెను సంఘమువారు అవమానపరచెదరు ఆ శిశువుల శవములను ఒకకుండలోపెట్టి బురదనేలలో పాతిపెట్టెదరు. లేనిచో వారిబిడ్డలు అనావృష్టిని కలిగింతురని ఆ జాతివారు నమ్మెదరు, ఒకకుటుంబమున కవలపిల్లలు పుట్టగానే మిషనరీలు తీసికొనిపోయి పెంచిరి. వారికిప్పుడు యౌవనమువచ్చినది ఆజాతివారివలన వారిప్రాణాపాయము కలుగకుండ భద్రముగా కాపాడుచుండుదురు, ఆజాతిలో బ్రతికిన కవలపిల్లలు వీరిద్దరే.

భారతిప్రత్రిక

STAMP

28

published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy